జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 26 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 110 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

- కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి


వాషింగ్టన్,జూన్25(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

హైదరాబాద్, జూన్25 (ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను

మిగతా 2లో..



# సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు!?

### స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి
### మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
### రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం

మిగతా 2 లో..

## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

### కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్
### స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం

న్యూఢిల్లీ,జూన్25(ప్రజాజ్యోతి): భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు

మిగతా 2 లో..



## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

### నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
### సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే.

మిగతా 12 లో..

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

### అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
### కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాలు
### అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష

మిగతా 12 లో..

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జూన్ 25(ప్రజాజ్యోతి): చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్‌స్టలెంట్‌గా వ్యహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో

మిగతా 2 లో..



## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
### పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి
### యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు.

మిగతా 2 లో..



## పట్టణాలు, నగరాల్లో పనులు పూర్తి చేయండి: సిఎం

హైదరాబాద్,జూన్ 25(ప్రజాజ్యోతి): పట్టణాల్లో, నగరాల్లో అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పురపాలకశాఖపై సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి పనుల

మిగతా 12 లో..

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్

సిద్దిపేట,జూన్25(ప్రజాజ్యోతి): బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన

మిగతా 12 లో..

## నేటినుంచి నగరంలో బోనాల సందడి

- తొలిబోనం గోల్కొండతో ప్రారంభం
- నెలరోజుల పాటు బోనాల జాతర
- బోనాల ఉత్సవాలకు 20కోట్లు విడుదల
- బోనాల శుభాకాంక్షలు తెలిపిన రేవంత్
- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచన



హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు.

మిగతా 2 లో..

నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి.

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా?
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,జూన్25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు.

మిగతా 12 లో..

# సంపాదకీయం

## అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జీఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు!?

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల పక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నవించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన పక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు.

గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల పక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల పక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. పక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.


## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యాతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## నేటినుంచి నగరంలో బోనాల సందడి



మొదటిపేజీ తరువాయి..

పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది. ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో తెలంగాణలో పండుగ వాతావరణం మొదలవుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరుకున్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తుల సదుపాయాల కోసం రూ.20 కోట్ల నిధులు విడుదల చేసిందని వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మొహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



## ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

మొదటిపేజీ తరువాయి..

సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

మొదటిపేజీ తరువాయి..

ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే.

# నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 25 ప్రజాజ్యోతి :** జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సెర్ప్ ఎ.పి.ఎం.లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఇస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లాలో 22 వేల 494 మంది అక్షరాస్యత లేని మహిళలను గుర్తించడం జరిగిందని, వీరిని అక్షరాస్యులుగా మార్చడంలో సెర్ప్ ఇబ్బంది, ఆపరే టర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. ఇప్పటివరకు 10 వేల 227 మంది అభ్యాసకులు, 1 వేయి 67 మంది వాలంటీలను ఎంపిక చేయడం జరిగిందని అక్షర చేత కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఉల్లాస్ యాప్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ 2025 గోడ ప్రతులను ఆవిష్కరించారు అనంతరం సెర్ప్ ఎ.పి.ఎం. లతో సమీక్ష సమావేశం నిర్వహించి స్వయం సహాయక సంఘాల వారికి స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజీల ప్రక్రియ బ్యాంకర్ల సహకారంతో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించిన విధంగా ప్రధానోపాధ్యాయుల సంతకాలు తీర్చుకోవాలని, మహిళ సంఘాలు ఆర్థిక బలోపేతం కొరకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. గిరిజన మహిళ సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ఉత్పాదకత కొరకు 4 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్త కట్కం మధుకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వంగల నాగరాజు రిసోర్స్ పర్సన్స్ కొప్పుల మోహన్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు, పత్రాలు అందజేసిన మాజీ ఎంపిటిసి కొడప మారుతి



**వాంకిడి,జూన్ 25( ప్రజా జ్యోతి) :** వాంకిడి మండలం గ్రామపంచాయతీ డొడ్డిగూడ గుర్నులే నారాయణ ఆదేశాల మేరకు డొడ్డిగూడ వాంకిడి మండలోని డొడ్డిగూడ గ్రామపంచాయతీ తొలి విడతలో మంజూరైన 05 మంది లబ్ధిదారులకు మంజూరు అందజేసి అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు ప్రజా ప్రభుత్వానికి ఏళ్ల కాలం రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొడప మారుతి డొడ్డీగూడ కాంగ్రెస్, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంరం మారుతి, గ్రామ పటేల్ కుంరం లేదు, కొమరం భీంరావు, గేడం భీము, కొమరం దెల, గ్రామ కార్యదర్శి రమాదేవి, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు

## గల్లీగల్లీకో బెల్ట్ షాపులు ఏరులై పరుతున్న మద్యం





**వాంకిడి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** వాంకిడిలో బెల్ట్ షాపుల దందా జోరుగా నడుస్తోంది. మండలంలోని 363జాతీయ రహదారి అనుకోని విచ్చలవిడిగా దర్శనం ఇస్తున్నాయి మండల కేంద్రం లో గల్లీగల్లికీ విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ఈ వ్యాపారం నడుస్తుంది.మొత్తం వాంకిడి మండ లంలో సుమారు 135 అంచనా దీంతో గ్రామాల్లో మద్యం అందుబాటులో ఉండడం, పగలు, రాత్రి అని తేడా లేకుండా దొరకడంతో మద్యానికి బానిసలవుతున్నారు. పొద్దంతా కష్టం చేసుకుని సాయంత్రం పూట సేద దీరడానికి గ్రామాల్లో మద్యం సేవిస్తుంటారు. కానీ బెల్ట్ షాపులు గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా వెలవడంతో వేకువజాము నుంచే బెల్ట్ షాపుల వద్ద పడిగాపులు కాస్తూ మద్యాన్ని సేవిస్తుండడం కనిపిస్తుంది. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అనారోగ్యం పాలు కావడంతో పాటు అప్పుల పాలు కూడా అవుతున్నారు. దీంతో పచ్చని కాపురాలు రోడ్డున పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. కాసులకు కక్కుర్తి పడి బెల్ట్ షాపులు నడిపే వ్యాపారులు అక్రమంగా మద్యాన్ని అమ్ముతూ మద్యంప్రియులు నుంచి అందినకాడికి దోచుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. దీంతో బెల్ట్ షాపుల వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా తమ వ్యాపారాన్ని సాఫీగా నడిపిస్తున్నారు.

**మద్యానికి బానిసలవుతున్న యువత...** గ్రామాల్లో వయసుతో సంబంధం లేకుండా ఎక్కువగా మద్యానికి బానిసలవుతున్నారు. దీంతో యువత పెడదారి పడుతున్నారు. గ్రామాల్లో గల్లీగల్లీకో బెల్ట్ షాపులు వెలువడడంతో మద్యం ఏరులై పారుతోంది. ముఖ్యంగా మద్యం సేవించడం తో గొడవలు జరగడం వంటి పరిస్థితులు కూడా ఉన్నాయి. దీంతో యువత మద్యానికి బానిసలై తమ అమూల్యమైన బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ..:** గ్రామాల్లో వీధి వీధికి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులపై అధికారుల పర్యవేక్షణ కరువైనట్లు ఆ షాపులను చూస్తేనే తెలుస్తోంది. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, అధికారులపై గ్రామాల్లో సోషల్ మీడియా వేదికగా పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన

## - సీఐసిహెచ్ అజయ్






**ఖానాపూర్ జూన్ 25 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు యువత మాదకద్రవ్యాల మత్తులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ అన్నారు బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు గంజాయి కొక్కెన్ క్రోకడై ఇతర మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి చర్యలు ఎక్కడైనా సంభవించినట్లయితే తమకు సమాచారం అందించాలని సిఐ అజయ్ కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ పోతరాజుల శ్రీదేవి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రాజశేఖర్ మృతికి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులను అరెస్టు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న డిమాండ్




**వాంకిడి,జూన్ 25(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన రాజశేఖర్ తన యజమాని వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆయన మృతికి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులపై చర్యలు తీసుకోవాలని, కృష్ణ తోపాటు ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని కోరుతూ కాగజ్ నగర్ డిఎస్పీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబం నిరుపేద కుటుంబమని కుటుంబం గడవడం కోసమే వాసవి ట్రేడర్స్ (ఫర్టిలైజర్ షాప్ )లో పనిచేస్తున్నాడని అన్నారు. తన అవసరం నిమిత్తం , తన చెల్లి డెలివరీ ఖర్చులకోసం పదివేల రూపాయలు అప్పుగా తీసుకొని పనికి రాలేదని పేరుతో యజమానివేదించడం చాలా దారుణమని అన్నారు. చివరకు రాజశేఖర్ తల్లితో సైతం ఫోన్లో తిడుతూ మాట్లాడారని, చివరకు రాచకొండ కృష్ణ దంపతులు చెప్పుతో సైతం కొట్టారని మృతుడు తన వాంగ్మూలంలో తెలిపారని అన్నారు. కృష్ణను రిమాండ్ చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి కానీ అదేవిధంగా ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజులలో ఆస్పత్రి ఖర్చులు దాదాపు 5 లక్షల అయ్యాయని, కేవలం ఇతని మీద ఆధారపడే ఆ కుటుంబం ఉంది కావున యజమాని నుంచి 25 లక్షల రూపాయలు, 5 ఎకరాల భూమినష్టపరిహారంగా ఇప్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వర్కర్స్ కూడా ధైర్యం చెప్పే విధంగా కౌన్సిలింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట.శ్రీనివాస్, సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నేర్పల్లి అశోక్ పాల్గొన్నారు.

# రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా సోయం బాపూ రావు

## మాజీ ఎంపీ సోయం బాపూరా వుని ఘనంగా సన్మానించిన ఇచ్చోడ మండల నాయకులు





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజాజ్యోతి) :** ఆదివాసి ముద్దు బిడ్డ, కొమరం భీమ్ వారసుడు, మాజీ ఎంపీ, మాజీ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా నియ మితు లయ్యారు. వచ్చేనెల జూలై 27న ఏం బాబురావు ప్రమాణ స్వీకారం చేయ నున్నారు. ఈ సందర్భంగా ఆయ నను ఇచ్చోడ మండల నాయకులు ఆది లాబాద్లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్క రించారు. ఆదివాసి గిరిజనులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని, ముఖ్యంగా మా రుమూల గ్రామీణ ప్రాంతాల్లో అటవీ అధికారుల వల్ల నిలిచి పోయిన రహదారుల నిర్మాణా లు తిరిగి చేపట్టేందుకు కృషి చే యాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ రం సత్యవతి కోటేశ్వర్, ఇచ్చో డ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణ రెడ్డి, బోథ్ నియో జకవర్గ మైనార్టీ చైర్మన్ మహ మ్మద్ ముస్తఫా, అక్కెన పల్లి లక్ష్మణ్, ఇచ్చోడ మండల మై నార్టీ చైర్మన్ షేక్ రషీద్, మాజీ ఉపసర్పంచ్ మహబూబ్, మ జీద్ ఖాన్, షేక్ సాదిక్, ఆశన్న, షేక్ కొద్దూస్, షేక్ కలీం, ప్రవీణ్ పాటిల్, షేక్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠ శాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతిగదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్రూమ్లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యా ర్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల న్నారు. అంతకుముందు పదవ తరగతి విద్యార్థు లకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ బోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకు న్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాం లు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధి కారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసి సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా నియామక పత్రం అందు కున్న ఖానాపూర్ ఎమ్మెల్యే




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజాజ్యోతి) :** హైదరాబాదులోని గాంధీ భవన్లో జరిగిన టీపీసీసీ, పీఏసి సమావేశంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఖానాపూర్ నియో జకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మా ర్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జీ మీనాక్షి నట రాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా నియామక పత్రం అందు కున్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పా ర్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలి పారు. స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా పని చేస్తా నని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉ పాధ్యక్షులు సభ్యులు తదిత రులు ఉన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలంపై ఎమ్మెల్యే జేఏసీతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి

## విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకుల వెల్లడి



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జేఏసీ ఉద్యమాలతో స్థాయికి ఎదిగిన వ్యక్తిగా తానుజెయసీ కమిటీని కించపరచకుండా చర్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం పై నిర్ణయాలు తీసుకోవాలని ఖానాపూర్ జేఏసీనాయకులు స్థానిక పిఆర్టియు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద 110 ఎకరాల భూమి కచ్చితంగా ఉందని ఆధారాలతో రుజువు చేస్తామని ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఖానాపూర్ పాత తాలూకా కడం పెంబి దస్తురాబాద్ మండల ప్రాంతాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎక్కడ నిర్మించిన ఒప్పుకుంటాం అని తీర్మానం చేశారు అసలు ఈ ప్రాంతంలో భూమి లేదని స్థానిక తహసీల్దారులు చెప్పారని స్కూల్ ఉట్నూరు మండలంలో నిర్మించడానికి తలపెట్టడం పునర్ ఆలోచించాలన్నారు పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో 302 సర్వే నెంబరులో 26 ఎకరాల స్థలం ఉన్నట్లు అలాగే దస్తురాబాద్ కడం మండలాలకు చెందిన దేవునిగూడెంలో సైతం భూమందని అన్నారు నియోజకవర్గ ప్రథమ పౌరులుగా పెద్దన్నగా జేఏసీకి సమయం కల్పించి చర్చించాలని ఎమ్మెల్యేను కోరారు రాజకీయాల కతితంగా ఈ ప్రాంతవాసులుగా భవిష్యత్తు తరాల విద్య కోసం పోరాటం తప్ప ఎలాంటి వ్యక్తిగత ద్వేశాలతో పాటు ఎవరో చెప్తే ఉద్యమం ప్రారంభించలేదని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ఈ ప్రాంత వాసులుగా జేఏసీలో కలవాలనిఎలాటి ద్వేషాలు తమకు లేవని జేఏసీ నాయకులు నందిరామయ్య సాగి లక్ష్మణరావు ఆకుల శ్రీనివాస్ కొండాడి గంగారావు తో పాటు సిపిఐ సిపిఎం మాస్ లైన్ వామపక్షం నాయకులు బుఖ్య రమేష్ పీటర్ సురేందర్ నాగెల్లి నరసయ్య లక్ష్మణ్ తదితరులు అన్నారు ఖానాపూర్ పట్టణంలో గల భూమి గత కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సర్వే జరిపిన పూర్తి 110 ఎకరాల ఆధారాలు ఉన్నాయని ఇతర శాఖలకు ఇష్ట రాజ్యాంగ గత ప్రభుత్వంలో కేటాయించిన భూములు ఫోను కూడా మిగులుతుందని అన్ని శాఖలకు కేటాయించినట్లు చెబుతున్న అక్కడ ఎలాంటి నిర్మాణాలు శంకుస్థాపనలు చేయని కారణంగా వాటిని రద్దు చేసే అవకాశాలు కూడా ఉన్నాయని క్షుణ్ణంగా ఆలోచించి ప్రాంత ప్రజలకు మేలు చేయాలని ఎమ్మెల్యే ను జేయసీ నాయకులు కోరారు ఈ విలేకరుల సమావేశంలో బిసి రాజన్న కే నారాయణ తోకల బుచ్చన్న పు ప్పల ఉపేందర్ గౌరీకర్ రాజు కాశివేని ప్రణయ్ కుమార్ తోట సుమిత్ వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు రానున్న రోజుల్లో రిలే నిరాహార దీక్షలకు పునుకుంటామని తెలిపారు.

# నిరుపేద పెళ్లికి ఆర్థిక సహాయం



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నటు నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమ్ సింగ్ కృపా కౌర్ దంపతుల కుమార్తె వివాహము ఆర్థిక సహాయంగా 50 కేజీ ల బియ్యంకొంత నగదును కుటుంబ సభ్యులకు అందజేసిన ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అందజేశారు మాట్లాడుతూ ఎవరైనా నిరుపేద కుటుంబాలకు కార్యక్రమంలోకె ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ భూమి రవి కుమార్ వేల్పుల కమల్ రాజ్ తిరుమల్ రావు, కేంద నారాయణ తదితరులుఉన్నారు నిరుపేదలకు సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సత్యం తెలిపారు

### కార్మిక వర్గానికి నష్టం కలిగించే

## నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 25 (ప్రజా జ్యోతి):** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ సరోజినికి సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19( 1) సి, ఆర్టికల్ 21, 24, 39 ( డి ) కి విరుద్ధమైనవి కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు సంఘం పెట్టుకునే హక్కు, ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వర్యం చేయబడుతుంది. బిజెపి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 దేశవ్య సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్లు మినీ టీచర్లు ఎలుపర్లు పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ మంజుల తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి,డి విజయలక్ష్మి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు, మంజుల సెక్టర్ నాయకురాలు,శ్రీలత,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు

## అమ్ముతూ పట్టుబడిన పాఠశాల యాజమాన్యం





**మల్దకల్ జూన్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**మల్దకల్ కేంద్రంలో ఒక ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఎక్కువ ధరకు అమ్ముతూ పట్టుబడిన పాఠశాల యాజమాన్యం మల్దకల్ కేంద్రంలో ఉన్న న్యూ ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ఎక్కువ ధరకు అమ్ముతున్న సమాచారాం తెలియడంతో ఎంఈఓ జీ.సురేష్ అక్కడికి చేరుకొని పరిశీలించారు. ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు స్కూల్ యూనిఫామ్స్ అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని వెంటనే ఆ పుస్తకాల రూంను సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఎంఈఓ సురేష్ ,వారి సిబ్బంది విజయ్ ,వెంకటేష్,పీ డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హలీమ్ పాషా పాల్గొన్నారు.

## జడ్‌పి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

– విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూన్ 25 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామం లోని జడ్.పి.ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. జడ్.పి. ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు మెనూ పరిశీలించారు విద్యార్థుల హాజరు శాతం గురించి ప్రదానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. తరగతి గదిలో సాంఘిక శాస్త్రం బోధన చేస్తున్నారు బోర్డు పైన ఇండియా మ్యాప్ లో ఉత్తర దిశలో రాష్ట్రాలు గురించి విద్యార్థులన ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు, విద్యార్థులు విద్యార్థినులతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, సౌకర్యాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో వారు భవిష్యత్ లో ఏ రంగం లో స్థిరపడాలని అనుకుంటున్నారు అని అడిగారు. తెలుగు భాష చదవడం రాయడంతో పాటు హిందీ,ఇంగ్లీష్ భాష లలో కూడా చదవడం, రాయడం నైపుణ్యం సంపాదించాలని సూచించారు. తప్పులు పోయిన బాగా ప్రాక్టీస్ చేయాలని, క్రమంగా పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తర్వాత పిల్లలతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. డిజిటల్ (ఏ. ఐ) కంప్యూటర్ ల్యాబ్ బోధన గురించి కంప్యూటర్ లు బోధన గురించి తెలుసుకున్నారు. రోడ్డుకు అవతలి వైపు ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు రోడ్డు దాటి ఏ.ఐ.కంప్యూటర్ ల్యాబ్ కు రావడం ఇబ్బంది గా ఉందని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకు వచ్చారు.జడ్.పి.ఉన్నత పాఠశాలల్లో ఉన్న 5 కంప్యూటర్ లలో రెండు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అందచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జడ్.పి.ఉన్నత పాఠశాల హెచ్.ఎం.పి.కృష్ణయ్య తదితరులు ఉన్నారు.


## హైకోర్టు తీర్పుతో గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి



**దేవరకద్ర జూన్ 25 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే కుంటుబడి పడిపోతున్నాయని అందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సంఘము సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం పూర్తి కావాలని బుధవారం హైకోర్టు తీర్పు ఇవ్వడంతో గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఇప్పటినుంచి బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలకు చెందిన నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా పోటీ చేసేందుకు ఇప్పటినుంచి గ్రామాలలో సమావేశాలు జరుపుకుంటున్నారు. అలాగే గ్రామాలలో వార్డుల విభజన కూడా త్వరగా చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ఆలస్యంగా అయ్యాయని హైకోర్టు ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘాన్ని నిలదీయడం జరిగిన సంగతి తెలిసిందే. గ్రామాలలో అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీలవైపు మొగ్గు చూపరు అని కేవలం వ్యక్తిని బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు వేయడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. మొత్తం మీద ఏది ఏమైనా సరే హైకోర్టు తీర్పుతో గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం కావడంతో మందుబాబులకు మందు.. విందుబాబులకు విందు.. ఇప్పటినుంచే సిద్ధం అవుతున్నారు.

## ఉపాధి హామీ పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు స్థిర ఆదాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.బుధవారం కేటీదొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మామిడి తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా మొక్కల పెరుగుదల,నీటి సరఫరా,తోటల నిర్వహణ,పని నాణ్యత తదితర అంశాలపై సమీక్ష జరిపారు.తోటల నిర్వహణను పటిష్టంగా కొనసాగించాలని,ప్రతి మొక్కపై ప్రత్యేక శ్రద్ధ చేపట్టి,రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఉపాధి హామీ పథకం కేవలం ఉపాధినిచ్చే కార్యక్రమంగా కాకుండా,వ్యవసాయ ఆధారిత స్థిర ఆదాయ మార్గంగా మారాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న భూములను ఉపయోగించి పంటలతో పాటు ఉద్యాన పంటలు,తోటల అభివృద్ధి ద్వారా గ్రామీణ వనరులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ,టెక్నికల్ అసిస్టెంట్,డి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి యొక్క జీవితాన్ని తీర్చిదిద్ది

## ఒక మంచి స్థాయిలో ఉంచాలన్నదే మాలక్ష్యం

– ఎంఈఓ అశోక్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని సింగవరం 1 గ్రామంలో మండల విద్యాధికారి అశోక్ కుమార్ ఉదయం 7:30 గంటలకు పొలం బాట పట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడానికి పొలాల దగ్గరికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతూ,ప్రవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని పిల్లలకు సరైనటువంటి విద్య ఉంటుంది అని తెలపడంతో విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మా పిల్లలకు సరైనటువంటి విద్య అందకపోవడంతో ప్రైవేట్ స్కూల్లో చదివిస్తున్నాము స్కూల్లో ఉపాధ్యాయులు ఎక్కువ లేకపోవడంతో పిల్లలకు విద్య అందడం లేదు అయితే మరొక టీచర్ ని నియమిస్తే మాపిల్లల్ని అక్కడ చేర్పిస్తామని ఎంఈఓ అశోక్ కుమార్ కు తెలపడం జరిగింది.మీరు ఇంకొక టీచర్ ను స్కూల్ కి కేటాయించినాచో మేము మొత్తం మాపిల్లలను మీస్కూల్ కి పంపిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు.ఇట్టి విషయంపై 27-06-2025 నాడు ఉదయము ఏడు గంటలకు గ్రామ సభ నిర్వహించాలని తీర్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ..నిరంతరం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిస్తామని విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని అందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ స్కూళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్ అశోక్ కుమార్,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యాయుడు శివ శంకరాచారి,పంచాయతీ సెక్రటరీ,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన శిక్షణ కార్యక్రమం



**గద్వాల (ప్రజాజ్యోతి) జూన్ 25:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం,శెట్టి ఆత్మకూరు శివారు పరిధిలోగల అభ్యుదయ రైతు వెంకట్రామి రెడ్డి ఆయిల్ పామ్ తోటలో ఆయిల్ సాగు పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి అక్బర్ రైతులకు ఆయిల్ పామ్ సాగు పై శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ రైతులకు గల సందేహాలకు,సమస్యలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగు పై తమ యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన అధికారి ఎం.ఏ.అక్బర్ అభ్యుదయ రైతు వెంకట్రామి రెడ్డి అభ్యుదయ రైతు బీరెల్లి రాధాకృష్ణారెడ్డి,స్థానిక ఉద్యాన అధికారి ఎం.రాజశేఖర్,అయిజ మండల ఉద్యాన అధికారులు,టి.జి. ఆయిల్ ఫెడ్ గద్వాల ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్ మరియు 50 మంది ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

### కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల

## కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఈ సమావేశానికి హాజరైన ఎఐసిసి కార్యదర్శి మాజీ ఎంపీ విశ్వనాథ్,రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్,వెంకటేష్ వారికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శాంతి నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సంపత్ కుమార్ మాట్లాడుతూ,రాబోయే స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం కోసం కృషి చేసిన వారికి ఏళ్ల వేళల అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని,వాటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించాలేరు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్న ప్రతి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోద్ది అని అన్నారు ఏది ఏమైనప్పటికీ గ్రామాల పట్టణాల అభివృద్ధి కోసం ఇతర పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వాయం పంచుకోవాలని గ్రామాల అభివృద్ధి ఏ లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ సంపత్ కుమార్ లాంటి నాయకుడు అలంపూర్ ప్రజలకు దొరకడం దేవుడు యిచ్చిన వరంఅని సంపత్ కుమార్ గెలిచిన ఓడినా ప్రజల్లో ఉండే వ్యక్తి గద్వాల జిల్లా అలంపూర్ నియోజగ వర్గ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి వెంట శుభవార్తను వినబోతున్నారు అని కూడా అన్నారు. సంపత్ కుమార్ యంగ్ అండ్ డైనమిక్ విజనరి లీడర్ నీ గెలిపించుకోలేకపోయిన దురదృష్టవంతులు అలంపూర్లో గెలిచి ఉంటే తప్పక మంత్రి హోదాలో అలంపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసేవారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, అబ్బర్వర్ దీపక్ జాన్, వెంకటేష్, గ్రంథాలయ ఛైర్మెన్ నీలి శ్రీనివాస్ మార్కెట్ కమిటి ఛైర్మెన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మెన్ కుమార్,సీతారామ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కొంకల నాగరాజు, మహిళ జిల్లా అధ్యక్షురాలు నాగాశిరోమణి, అన్ని మండలాల అధ్యక్షులు పదాధికారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవరకద్రలో వర్షం.. రహదారి చిత్తడి చిత్తడి..

– కరెంటు కోతలో దేవరకద్ర నెంబర్ వన్..



**దేవరకద్ర జూన్ 16 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా చిన్నపాటి వర్షాలకు రహదారులు చిత్తడి చిత్తడిగా మారాయి. దానికి తోడుగా కరెంటు పోవడంలో దేవరకద్ర నెంబర్ వన్ లో ఉన్నది. కరెంటు సిబ్బంది వారికి ఫోన్ చేసినా కూడా మరికల్ నుంచి కరెంటు సప్లై పోయినదని, లేదంటే బ్రేక్ డౌన్ అయిందని సమాధానం ఇస్తున్నారు. వర్షం నిలిచినా కూడా కరెంటు మాత్రం ఇవ్వడం లేదు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రమైన ఎమ్మెల్యే నియోజకవర్గ కేంద్రమైన ఒక్క రోజు కూడా 24 గంటలు కరెంటు ఉన్న పాపన లేదు అని ప్రజలు అంటున్నారు.చినుకు పడితే గాలిపే డితే కరెంట్ తీయడం దేవరకద్ర లో మాత్రం ఆనావాతిగా ఉన్నది. దేవరకద్ర మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు ఉన్నా కూడా కనీసం కరెంటు గురించి అడిగి ఆలోచన కూడా వారికి లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కరెంటు సమస్య వల్ల తాగునీటి సమస్య కూడా అలాగే ఉన్నది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని కరెంటు సమస్య తాగునీటి సమస్య పరిష్కారం చేసినందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### ఆదిత్య పరా శ్రీ స్వామి

## ఆశీస్సులు తీసుకున్న కర్ణం రాజు



**దేవరకద్ర 25 ప్రజా జ్యోతి** ఆషాడం అమావాస్య సందర్భంగా బుధవారము బిజ్వారంలో ఉన్న త్రిశక్తి స్వరూపిణి అమ్మ త్రాయ అమ్మవారిని దర్శించుకుని గురుదేవులైన ఆదిత్య పరా శ్రీ స్వామివారి ఆశీస్సులు దేవరకద్ర గ్రామానికి చెందిన గురు స్వామి కర్ణం రాజు తీసుకున్నారు. ప్రతి అమావాస్యకు స్వామి వారి ఆశీస్సులు చేసుకోవడం తనకు ఎంతో శుభం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వామి వారికి శాలువాతో సన్మానం చేశారు.

## అడ్డాకులలో సిసిరోడ్డు ప్రారంభం



**అడ్డాకుల. జూన్ 25 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలోని బీ.సీ కాలనీలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయమోహన్ రెడ్డి, షఫీ అహ్మద్, దశరథ రెడ్డి, పరుష రాములు, శేఖర్ రెడ్డి , బాలయ్య, రాములు, హనుమంతు, వేగనాథ్, ప్రశాంత్ రెడ్డి, శాంతయ్య, వెంకటయ్య, రామన్న, మోహన్, రాజు. రవికుమార్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

– మండల విద్యాధికారి పి బలరాం





**దేవరకద్ర జూన్ 25 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని గోపనపల్లిలో బుధవారం ప్రాథమిక పాఠశాలను మరియు ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని ప్రతి విద్యార్థికి చదవడం రాయడం వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ పరీక్ష నిర్వహించి ఆ యొక్క ఫలితాలను జూలై 15లోగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు మరి ముఖ్యంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు.

### శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి

## దేవాలయంలో అమావాస్య పూజలు




**మల్దకల్ జూన్ 25(ప్రజా జ్యోతి డివిజన్):**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి దేవాలయ సిబ్బంది సేవలందించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ వారు అన్నదానం చేశారు.అలాగే రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని టెక్నో స్కూల్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# లోక కళ్యాణార్ధం చండీ హోమం





**భీమదేవరపల్లి జూన్ 25 ప్రజాజ్యోతి :** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ,రాష్ట్రం సుభిక్షం కోరకు, లోక కళ్యాణార్థం బుధవారం అమావాస్య నందు వీరభద్రుడికి విశేష అభిషేకం, అమ్మవారికి చండీ హోమం నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఇట్టి చండీ హోమం ప్రతినెల అమావాస్య రోజు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించబడునని వేద పండితులు తెలిపారు.ఈ హోమం వలన విశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణ మైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నది. ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం ,చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహత్యాన్ని వర్ణించడం జరిగినది. విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తి వంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి వీర భద్రుడికి విశేషంగా అమావాస్య రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ మాజీ చైర్మన్లు పిడిశెట్టి కనకయ్య, చంద్రశేఖర్ గుప్తా, నాయకులు కొలుగూరి రాజు,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ,డబ్బా శంకర్, గుర్రాల భాస్కర్ రెడ్డి, పూదరి రవీందర్ ,చింతరాజు, చిదురాల స్వరూప, కాలేరు శ్రవణ్ కుమార్, దాస్తరి కిషోర్, జంగేటి మహేష్, ఎండి షరీఫ్, బొక్కల స్రవంతి, అన్నపూర్ణ, తదితరులతోపాటు కార్యనిర్వాహణాధికారి పి.కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్, అర్చకులు జాగర్లపూడి వీరభద్రయ్య, రమేష్, సందీప్, వినయ్ శర్మ, శివకుమార్, శరత్చంద్ర, శ్రావణ్, వీరభద్రయ్యశర్మ, తాటికొండ పరమేశ్వర్, జానకిపురం రవి శర్మ, విజయ్ శర్మ, శశాంక్, భరద్వాజ్, సుమంత్, శివాచార్య, సిబ్బంది కొండూరి రవీందర్, నారాయణ రావు, మాడిశెట్టి శ్రీధర్, అనూష, నీల కుమారస్వామి, పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మంత్రి పొన్నం ప్రభాకర్ మామ పెద్ది వెంకట్ నారాయణ హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మంజునాథ సింధు యక్షగానం గజవెల్లి వెంకన్న బృందం భక్తులను ఆకట్టుకున్నారు.

# మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు




**దామెర, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం (ఓరియంటేషన్ ప్రోగ్రాం)ను సెర్ప్, వి-హబ్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలోఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలంచలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా అండగా నిలిచారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వి-హబ్ అధికారులతో పలుమార్లు సుదీర్ఘంగా చర్చించి పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్తో పాటు మహిళా డెయిరీ, ఏర్పాటుకు కార్యరూపం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వీ హబ్ అధికారులు తాను ఊహించిన దానికంటే ఎక్కువగా పనిచేశారని, అందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే ఆలోచన తనదని, దాన్ని కార్యరూపం దాల్చేలా చేసింది జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ, ఇతర అధికారుల కృషి, సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తిని తట్టుకునే శక్తి ఈ ప్రపంచంలో దేనికి లేదని, సాధ్యము కాదు అని అన్నారు. ఒక ఇంట్లో మహిళ ఆలోచనా విధానంతోనే ఆ కుటుంబంలోని భవిష్యత్ తరాలు బాగుంటాయని పేర్కొన్నారు. అందుకే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆలోచన చేసి ముందుకు సాగాలని అన్నారు. తాను తొలిసారిగా 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. 1999 లోను దేశంలో మరెక్కడా లేని విధంగా పాకాల మహిళా బ్యాంకును ఏర్పాటు చేశామని, ఇప్పుడు దాని మూలధనం రూ. ఐదు కోట్ల టర్నోవర్తో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడే ప్రతి మండలంలో మహిళా సమైక్య భవనాలను నిర్మించామన్నారు. పాకాల మహిళా బ్యాంక్ నేటికి విజయవంతంగా సాగుతుందంటే మహిళల క్రమ శిక్షణ, అంకితభావమేనని అన్నారు. పరకాల నియోజక వర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్, డెయిరీ, స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడానికి తనతో పాటు అధికారులు ఉన్నారని, ఇక మీరే అభివృద్ధి చెందాలని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్లో తయారయ్యే వస్తువులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కూడా వి-హబ్ తోడ్పాటునందిస్తుందన్నారు. పరకాల నియోజక వర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కలెక్టర్, అధికారుల సహకారంతో దేశంలోనే పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కు ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా డెయిరీని వచ్చే నెలలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. మహిళలు సాధికారతను సాధించాలని అన్నారు. మహిళలు అత్యున్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల అభివృద్ధికి విహబ్ ను ఏర్పాటు చేసిందన్నారు. వి హబ్ ద్వారా మహిళలు చేసే బిజినెస్ ను ప్రోత్సహించాలి, మార్గ నిర్దేశం, మార్కెటింగ్ చేయడానికి, నిధులు సమకూర్చడం చేస్తుందన్నారు. వి.హబ్ వివిధ కార్యక్రమాలను చాలా విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఖమ్మం లో తాను పనిచేసినప్పుడు వి.హబ్ భాగస్వామ్యంతో మహిళా ఫెడరేషన్ ద్వారా మిర్చి కొనుగోలు చేసి సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఆ మహిళా సంఘాలకు వచ్చాయన్నారు. మహిళలు ఏదైనా చేయాలనుకుంటే లిమిట్స్ లేవన్నారు. మహిళలు ఏదైనా చేయడానికి ముందుకు వచ్చినట్లయితే శిక్షణ ఇవ్వడానికి, తప్పకుండా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రపంచ కుబేరులలో టాప్ 5లో ఉన్న వారెన్ బఫెట్ను ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మహిళా సాధికారత ఆ రోజుల్లో ఉంటే తాను ఈ స్థాయికి వచ్చేవాడిని కానని అన్నారట. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు మహిళా సాధికారతకు ఎంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు పేరొందిన శిక్షణ సంస్థలను వచ్చేటట్లు ఎమ్మెల్యే కృషి చేశారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీ హబ్ సీఈవో సీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక బలాన్ని వీ హబ్ అందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తామన్నారు. లాదేళ్లలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ జాతీయ స్థాయిలో రోల్ మోడల్గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ.. పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్, మహిళా డెయిరీ ఏర్పాటు గురించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, వీహబ్ ప్రతినిధులు, పరకాల నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# కష్టపడి పనిచేసి బిఆర్ఎస్ జండాలను ఎగురవేయాలి

మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి



బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి

**రాయపర్తి జూన్ 25 ప్రజాజ్యోతి :** కొత్తూరు గ్రామంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే బిఆర్ఎస్ జెండాను ఎగరవేయాలి అని మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్, తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ మండల పార్టీ నాయకులు ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్ స్థానిక నాయకులు అయిన పిఏసిఎస్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డ సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ - అద్వైత్ కుమార్ సింగ్




**బయ్యారం,,జూన్ 25. ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు.త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి,డాక్టర్ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో జి.కిషను - జగన్నాథ పెల్లి గ్రామం కొత్త తండాలో జన జాతి గౌరవ్ రేలో గ్రామ సభ**




**రాయపర్తి జూన్ 25 ప్రజా జ్యోతి :** గ్రామ ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రాయపర్తి ఎంపీడీవో జి .కిషను అన్నారు. మండలంలోని జగన్నాథ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండాలో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అమలు అవుతున్న పథకాల అమలు మరియు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గుర్తింపు కొరకు జన జాతీ గౌరవ్ రెళో గ్రామ సభ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీకు ఉన్న సమస్యలను మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కొరకు అరత ఉంటే అట్టి పథకాల కొరకు ఈ గ్రామ సభలో సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి భూభారతి, కుల ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రాలు మరియు రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఏమైనా ఉంటే సంప్రదించాలని అట్టి వారికి వెంటనే అరత ఉంటే అందజేయడం జరుగుతుంది తెలిపారు. మిగిలిన అధికారులందరూ వారి యొక్క శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు మరియు దరఖాస్తు చేసుకునే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వెటర్నరీ డాక్టర్ శృతి,, పల్లె దవాఖాన డాక్టర్ అనిత , ఏపీఎం కిరణ్ కుమార్, ఏపీ ఓ కుమార్, జగన్నాథపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి, బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బంది , సివిల్ సప్లై డిటీ మధుసూదన్ పాల్గొన్నారు. మరియు పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ స్వామి కార్తీక్ రెడ్డి విజయేందర్, శాంతిరాజు, వినోద్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సీఏ లు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జూన్ 25, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబలకు చెందిన కందికట్ల కొమురమ్మ , చెట్టే దేవేరాజ్ ఇటీవల మరణించగా, బుధవారం వారి కుటుంబలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్, పిఎసిఎస్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డ సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి, తదితరులు పాల్గొన్నారూ.

# "అమ్మ పేరుతో ఒక మొక్క" ..కార్యక్రమం ఉద్యమంగా చేపట్టాలి..!

**- బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జి.కే.రాంబాబు**



**సంగెం, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు స్వగృహంలో రాంబాబు తల్లి ఎల్లమ్మ జ్ఞాపకార్థం తన ఇంటి ప్రాంగణంలో మొక్కను నాటడం జరిగింది.అలాగే వారితో గట్టికోప్పుల మంజుల తల్లి తడిగొప్పుల రామక్క పేరు మీద మొక్కను నాటడం జరిగింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ...ప్రతి కార్యకర్త తప్పనిసరిగా తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఆరోగ్యవంతమైన జీవితానికి మొక్కలు ఎంతో కృషి చేస్తాయని ఇది ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న బిజెపి నాయకులు జాలిగాపు రాంప్రసాద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్‌కు ఇద్దరు ఎంపిక



**రఘునాథపల్లి, జూన్ 25( ప్రజాజ్యోతి) :** అండర్ -18 జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ 2025(బాలుర, బాలికల) పోటీలకు జనగామ జిల్లా నుండి ఇద్దరు ఎంపిక అయినట్లు జనగామ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.కుమార్ గౌడ్, కార్యదర్శి గట్టయ్య, కోశాధికారి ఉప్పలయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరఖాండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరుగు పోటీలకు జిల్లాలోని యు. సంతోష, జశ్వంత్లు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈనెల 28నుండి జులై 1వ తేదీ వరకు జరుగు పోటీలలో పాల్గొంటారని అన్నారు.

# రామచంద్రాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**- పలువురిపై కేసు నమోదు - ఎస్సై తిరుపతి**




**బయ్యారం, జూన్ 25 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా డిఎస్పి తిరుపతి రావు, సిఐ రవికుమార్ సూచనల మేరకు బుధవారం ఉదయం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎస్సై తిరుపతి ఆద్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.చట్ట విరుద్ధంగా 7000 రూపాయలు విలువ గల మద్యం,5000 రూపాయల విలువ గల గుట్కా పాకెట్స్,10 లీటర్లు గుడుంబా,500 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని నలుగురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని,ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, గురించి గ్రామస్థులకు అవగాహనా కల్పించి ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గంజాయి,గుట్కా, నల్లబెల్లం,గుడుంబా తయారి పై దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఆర్ఎస్ఐ పుల్లారావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మహాత్మ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ శ్రీనివాస్



**రాయపర్తి, జూన్ 20, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మ స్కూల్ ను బుధవారం మండల విద్యశాఖ అధికారి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ రూమ్,క్లాస్ రూమ్,టాయిలెట్స్ లను పరిశీలించారు.స్కూల్ బస్ ల ఫిట్ నెస్ గురించి పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ ల్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## డ్రగ్స్ వినియోగంపై కళాశాల విద్యార్థులకు ఎక్సైజ్ శాఖ అవగాహన





కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ దీపిక

ఆలేరు, జూన్ 26(ప్రజా జ్యోతి): మాదకద్రవ్యాల వినియోగంపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. విష్ణుమూర్తి గారి ఆదేశాల మేరకు డ్రగ్స్ ముప్పు నివారణకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక మాట్లాడుతూ కౌమార దశలోనే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు బానిసులైన వారిలో శారీరక, మానసిక సమస్యలు తీవ్రంగా తలెత్తుతాయని తెలిపారు. డ్రగ్స్ వల్ల శరీర అవయవాలు దెబ్బతిని, జీవితమే నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరారు.
ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఎస్సై విజయ సారధి, హెడ్ కానిస్టేబుల్ షమీ కుమార్, కానిస్టేబులు రంగయ్య, ఇమామ్, విజయలక్ష్మి మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

**ఆలేరు, జూన్ 25(ప్రజా జ్యోతి):** భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం ఎమర్జెన్సీ విధించిన రోజుకు నేటితో 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా





బుధవారం ఆలేరు పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1975 లో ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి, ప్రజాస్వామ్య వ్యవస్థను కుదిపేసిందని, దీనివల్ల అనేక జాతీయవాద నాయకులు నిర్బంధాలకు గురయ్యారని కార్యక్రమంలో వక్తలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధి, ఎమర్జెన్సీ కో కన్వీనర్ తునికి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శులు ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ గౌడ్, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి పత్తి రాములు, కిసాన్ మోర్చా నాయకుడు పూల హనుమంత్, వైస్ ప్రెసిడెంట్ సుక్కరాజు, 187వ బూత్ అధ్యక్షుడు గుర్రం నరసింహులు, పరమని స్వామి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల రైతులను ఆదుకోండి: వైవి

నడిగూడెం, జూన్ 25, ప్రజా జ్యోతి : వ్యవసాయ, ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసి, పండ్ల తోటలు, కూరగాయలు వేసే రైతులకు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలని పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో దున్న రవి సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగును రైతుతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గిస్తూ ,దేశానికి ఎన్నెముకైనా రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైనయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ ,రైతు భరోసా, అనేక వాగ్దానాలు ఇచ్చి, రుణమాఫీ చేయకుండా షరతులు విధించి, రైతు భరోసా పాతవి, ఇవ్వకుండా చేతులు దులుపుకుందని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నిలిపివేసిన పలసాగర్ పథకాన్ని వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.



# కామ్రేడ్ రాజ్ సింగ్‌కు ఘన సంతాపం

**రాజ్ సింగ్ చిత్రపటానికి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించిన ఐఎఫ్‌టీయూ, ప్రజాసంఘాల నాయకులు**

ఆలేరు, జూన్ 25(ప్రజా జ్యోతి): ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సభ్యుడు, పంజాబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన కామ్రేడ్ రాజ్ సింగ్ సంతాప సభ బుధవారం ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. జూన్ 23న స్వరాష్ట్రమైన పంజాబ్‌లో అనారోగ్యంతో కామ్రేడ్ రాజ్ సింగ్ మృతి చెందారు. 1978లో గౌహతిలో స్థాపితమైన ఐఎఫ్‌టీయూ కేంద్ర స్థాయిలో కార్మిక ఉద్యమానికి ప్రత్యామ్నాయంగా విప్లవ కార్మిక సంఘాలను నిర్మించేందుకు ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ఆయన నిస్వార్థంగా పనిచేశారు. బీ.ఓ.సీ. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల పిల్లల విద్య, వివాహాలు, ప్రసవాలు, ప్రమాదాల పరిస్థితులు, సహజ మరణాల వంటి అంశాలకు ఖర్చు చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చారు. దీని ఫలితంగా లక్షలాది రూపాయలు కార్మికులకు లబ్ధిగా మారాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర



ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షుడు ఆర్. జనార్ధన్ మరాజ్ సింగ్ రివిజనిజానికి, సంస్కరణవాదానికి వ్యతిరేకంగా నిలబడి కార్మిక వర్గ పోరాటాలను నిర్మించిన గొప్ప నాయకుడు. రైతు వ్యతిరేకమైన మూడు చట్టాలు, కార్మికులను నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకించారు అని తెలిపారు. ఈ సంతాప సభలో ఐఎఫ్‌టీయూ నాయకులు యెలగంధుల సిద్దులు, వడ్డేపల్లి బాలరాజు, సుంచు రాములు, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, బేజాడి కుమార్, ఆర్. సీత, చిరబోయిన రాజయ్య, మారుజోడు సిద్దేశ్వర్, చిరబోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, ఆర్. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్

- ఫోర్జరీ సంతకాలతో మోసం
- గుట్టు ఛేదించిన కోదాడ పోలీసులు
- పరారీలో నలుగురు..

కోదాడ టౌన్, జూన్ 25 (ప్రజా జ్యోతి): కిడ్నీ బాధితుల కిడ్నీలు మార్పిస్తామని బాధితుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ మోసం చేస్తున్న



నిందితులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేసిన వైనమిది.. కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం..ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన కడుపూరి తాతారావు(ప్రస్తుత నివాసం విజయవాడ), ఎన్టీఆర్ కృష్ణా జిల్లాకు చెందిన ఫార్మసిస్ట్ కొండం రమాదేవి, విజయవాడకు చెందిన బొందిలి పృథ్వీరాజ్, గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన కొడాలి బాబూరావు, అదే గ్రామానికి చెందిన కందుకూరి విష్ణువర్ధన్ బాబు, విజయవాడకు చెందిన మహ్మద్ సర్దార్, వీరితో పాటు మరో నలుగురు కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా విజయవాడలోని కిడ్నీ డయాలసిస్ సెంటర్లలో కిడ్నీ భాధితులతో పరిచయం పెంచుకొని వారి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం అధిక



మొత్తంలో డబ్బు తీసుకునేవారు. చికిత్సకు అవసరమైన క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసి, బ్లడ్ శాంపిల్స్ మార్చి డీఎన్ఏ సరిపోయే విధంగా రిపోర్ట్ తెప్పించుకునేవారు. ఆపరేషన్ కు బాదితుణ్ని, కిడ్నీ దాతను తయారు చేసి ఆసుపత్రిలో ఆపరేషన్ ఫీజు చెల్లించకుండా వెళ్లేవారు. డిసెంబర్, 2024లో కోదాడ మున్సిపాలిటీలోని శ్రీరంగాపురానికి చెందిననరేష్ కు విజయవాడలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడానికి నిందితులు అధికారులు సంతకాలు ఫోర్జరీ చేశారు. సంబంధిత అధికారుల స్టాంపులను గుంటూరులో తయారు చేయించి క్లియరెన్స్ సర్టిఫికెట్లపై వేశారు. బాధితుని నుంచి రూ.22 లక్షలు తీసుకున్నారు. తీరా ఆపరేషన్ సమయంలో వైద్యునికి డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు. ఇలా ఇప్పటికి చట్టవిరుద్ధంగా 10 మందికి కిడ్నీ మార్పిడి చికిత్సలు చేయించారు. బుధవారం కోదాడ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా నలుగురు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి ఆరుగురు అధికారుల రబ్బర్ స్టాంపులు, ఇంక్ ప్యాడ్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన కోదాడ టౌన్ సీఐ శివశంకర్, ఎస్సై బీ సుధీర్ కుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## సిపిఐ మండల మహాసభ కు భారీగా తరలివచ్చిన కమ్యూనిస్టులు

**ఆత్మకూర్ ఎం జూన్ 25 (ప్రజా జ్యోతి)** సిపిఐ పార్టీ మండల 13వ మహాసభ మండల కేంద్రంలో బుధవారం



నిర్వహించగా భారీగా కమ్యూనిస్టులు తరలివచ్చారు.యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పేదల సమస్యల కోసం పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.
మండల పరిధిలోని బునాది కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి,రైతులకు సాగునీరు అందించాలని,మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్హులైన అందరికీ రేషన్ కార్డులను అందజేయాలని,ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. మండల కేంద్రంలో 30 పడకల హాస్పిటల్లో ఏర్పాటు చేసి 24 వైద్య సేవలు అందించాలని,మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కోరారు. రాయిపల్లి,మోరిపిరా ల,కొరటికల్ ,రహీంఖాన్ పేట కూరెళ్ళ బిక్కేరువాగులపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి ముందు ఈ మధ్యకాలంలో చనిపోయిన కమ్యూనిస్టు నాయకులకు సంతాపం తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆశికంటి లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,సహాయ కార్యదర్శి బత్తిని నరేష్ చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు జల్ది రాములు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి,మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం రాజమణి,సిపిఐ మండల గౌరవ అధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాలి

**రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలి**

**అదనపు ఎస్పీ రమేష్**

నల్గొండ జూన్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):



జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ పిలుపునిచ్చారు. 2025- 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు, మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సొట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

## దొరకుంట ప్రభుత్వ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాలు

కోదాడ రూరల్ జూన్ 25 ప్రజా జ్యోతి

కోదాడ రూరల్ పోలీస్ సిబ్బంది అధ్వర్యంలో దొరకుంట గ్రామ ప్రభుత్వ




పాఠశాల నందు విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్సై పిలుపునిచ్చారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ వారి సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని ఎస్సై కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలి

నేరేడుచర్ల జూన్ 25 ( ప్రజా జ్యోతి)

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీలోని



పలు వార్డులలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 24వ రోజు మంగళవారం స్థానిక 5వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ప్రజలందరూ తమ నివాసాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు అందించాలని చెప్పారు.అనంతరం వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయడం,తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం,ఎరువు తయారీ విధానం,డెంగ్యూ మలేరియా పై అవగాహన ర్యాలీ తీసినారు.మురుగు కాలువలు పూడికలు తీసి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రే చేయించారు.వాటర్ ట్యాంకులు ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమం లో కార్యాలయ అధికారులు,వార్డు అధికారులు,మెస్మా సిబ్బంది,సమభావన సంఘ సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ బి ఎస్ ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా నాగు నాయక్

**మిర్యాలగూడ,జూన్ 25,(ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం( ఏఐబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు




నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షుడు సపావత్ రాములు నాయక్, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్ లు అందజే శారు.ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 40వేల గిరిజన జనాభా వున్నదని,గిరిజనులు ఎదుర్కొంటున్న మన్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.హక్కుల సాధన కోసం గిరిజనులు ఐక్యంగా ఉండాలనికోరారు.గిరిజనులపై జరుగుతున్న దాడుల ను సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం వుంద న్నారు.ఈనెల 27న నాగు నాయక్ అధ్యక్షతన జరిగే శాసన మండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ సన్మాన సభను విజయవంతం చేయాలని బంజారా సంఘం నాయకులు ధనావత్ సిద్దు నాయక్, దీరావత్ రవితేజ నాయక్ లు కోరారు. మిర్యాలగూడనియోజకవర్గ అధ్యక్షుడిగా నాగు నాయక్ ఎన్నిక పట్ల పలు గిరిజన సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగు నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.బంజారా ఉద్యో గుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,గోపి నాయక్, మక్ల నాయక్,నెహ్రూ నాయక్, సైదానాయక్, జామ్ల నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## అనంతగిరి అయ్యప్ప ఆలయంలో వైభవంగా మహా మృత్యుంజయ హెూమం

**అనంతగిరి, జూన్ 25( ప్రజా జ్యోతి):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిదిన బుధవారం రోజున అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్బంగా మహా మృత్యుంజయ హెూమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో సమస్త ప్రజల అప మృత్యు భయ దోశాలు తొలగి, ఆరోగ్యముగా జీవించాలని హెూమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, ట్రస్ట్ సభ్యులు యరసాని కుమార్, కక్కిరేణి ప్రభాకర్, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కత్రం సుధాకర్ రెడ్డి, గరిడేపల్లి ఉపేందర్, దాతలు నరసింహారావు, రమేష్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ భాషితలో కృత్రిమ మేధస్సు ద్వారా విద్యా బోధన

– పాల్గొన్న రాష్ట్ర విద్యా మండలి చైర్మన్



**ఆర్మూర్, జూన్ 25 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ డా.వి.బాలకిష్టా రెడ్డి,చే కృతిమ మేధస్సు ద్వారా బోధన తరగతుల ప్రారంభోత్సవం జరిగింది. ఆర్మూర్,.శ్రీ భాషిత పాఠశాలలో భవిష్యత్తులో అవసరమయ్యే,టెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు విద్యార్థులకు ఇవ్వడం గొప్ప విషయం అని, ఇటువంటి పాఠశాలల వల్ల,విద్యార్థులకే కాకుండా టీచర్స్ లో కూడా విద్యాబోధన అభ్యసన చాలా గొప్పగా ఉపయోగపడుతుందని చెప్పారు. ఇంత మంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫ్లాట్ ఫామ్ ను విద్యార్థులకు అందిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్,మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడైనప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి,మా పాఠశాలకు వచ్చివిద్యార్థులతో మమేకమై, అంతేకాకుండా ఉపాధ్యాయులకు అవసరమైన మెలకువలని వివరించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.ఆయనకు ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఆర్మూర్ ఎసిపి



**ఆర్మూర్, జూన్ 25 (ప్రజాజ్యోతి)** గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలన పైన ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ బాలుల కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, సిఐ సత్యనారాయణ సిడిపిఓ పి భార్గవి,ప్రిన్సిపాల్ విజయానంద రెడ్డి,విద్యార్థులకు లక్ష్యం అనేది నెరవేరే లాగా ఉండాలని,చెడు వ్యసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మంచిని గ్రహించి, నలుగురిలో మంచి పేరు తెచ్చుకోవాలని మనకు ప్రభుత్వం ద్వారా అందించే సౌకర్యాలను వినియోగించుకుని,ప్రయోజకులు కావాలని తెలియజేశారు అనంతరం విద్యార్థుల చేత.ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ శ్రీదేవి,నలిని,వెంకటరమణ,షీ టీం సుమతి,విగ్నేష్ ,డి హెచ్ ఈ డబ్ల్యు పుష్ప,కాలేజ్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవ సంఘము సిరికొండ మండల నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్,25:** నిజామాబాద్ రూరల్ క్యాంప్ ఆఫీస్ లో సిరికొండ మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రన్న, జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్ ,చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ ,బాలసింగ్, రాంరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘము సిరికొండ మండలం నూతన కమిటీ అధ్యక్షుడు బాధవత్ రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాలవత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలరాజ్ నాయక్,గణేష్ నాయక్, కార్యదర్శి పిపావత్ రమేష్ నాయక్, కోశాధికారిగా కేతావత్ బధ్య నాయక్, సిరికొండ మండల బంజార సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ జట్టులో నిజాంబాద్ జిల్లా క్రీడాకారిని మేఘన



**నిజామాబాదు స్పోర్ట్స్ ప్రజాజ్యోతి జూన్ 25:** అండర్ 18 ఇయర్స్, ఒకటవ బాలబాలికల జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ ఉత్తరకాండ్ రాష్ట్రం హరిద్వార్లో ఈ నెల 28 నుండి జూలై 1 .2025 ,వరకు జరిగే టోర్నమెంట్ కు నిజాంబాద్ జిల్లా బాలికల విభాగంలో మేఘన, జాతీయ కబడ్డీ జట్టులో స్థానం సంపాదించారని, ఈనెల 11 నుండి 24 వరకు కబడ్డీ అకాడమీ బాచుపల్లి హైదరాబాద్ లో జరిగిన శిక్షణ శిబిరంలో చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ కబడ్డీ జట్టులో స్థానం సంపాదించారు. నిజాంబాద్ జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఏ లింగయ్య, కే గంగాధర్ రెడ్డి ఈ విషయాన్ని తెలిపారు. మేఘనను ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేశం, మహేందర్ రెడ్డి లకు నిజాంబాద్ జిల్లా కబడ్డి సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మేఘన జాతీయ కబడ్డీ జట్టులో స్థానం సంపాదించినందుకు తమ హర్షం వ్యక్తపరుస్తూ అభినందనలు తెలిపారు.అధ్యక్ష కార్యదర్శులు ఏ లింగయ్య, కే గంగాధర్ రెడ్డి మరియు జాతీయ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాలు, అక్రమ రవణాపై ర్యాలీ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25.** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవణా నేడు భారీ ర్యాలీగా జరుపుకోవడం జరుగుతుందనీ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నేడు ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చ్ నుండి కళాభారతి వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ,ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.

## రాంభూపాల్, రామకృష్ణకు కాంగ్రెస్ భవన్ నందు సన్మానం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 25:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా పిసిసి ప్రధాన కార్యదర్శి గా నియమింపబడిన రాంభూపాల్ కు, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తుంది అనడానికి ఇది నిదర్శనం అన్నారు. పార్టీ నమ్మకంతో మీకు ఈ పదవులు ఇచ్చింది కావున పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా రామ్ భూపాల్,రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాపై నమ్మకం తో ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,నవాజ్,ప్రీతం,మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,మాజీ కార్పొరేటర్ విజయ,కొండపాక రాజేష్ ,లవంగ ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత వీక్లీ మార్కెట్ భవనాన్ని పరిశీలించిన ఆగ్రో చైర్మన్ కాసుల

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25.** బాన్సువాడ టౌన్ పాత వీక్లీ మార్కెట్ భవనాన్ని పరిశీలించి అవసరాలకు నిమిత్తం దీని ఉపయోగించుకోవాలి నిడ్రైనేజీలో చెత్త చెదారం వేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచించరు. పట్టణంలోని వార్డులో విస్తృతంగా పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచిపోయి దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా ముఖ్యంగా ప్లాస్టిక్ ,మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలేఖ్, ఎజాజ్, షాహెబ్ ,బాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ కార్యక్రమం

– వైద్యదికారి డా సురేష్




**రామారెడ్డి జూన్ 25 (ప్రజా జ్యోతి)** టీబీ ముక్త్ భారత్ లో భాగంగా రామారెడ్డి ప్రభుత్వ దావకానలో గ్రామ ప్రజలకు ఉచిత టిబి పరీక్షలు, తేమడ పరీక్షలు , ఛాతీ ఎక్స్ రే లు, మరియు రక్త పరీక్షలు చేయడం జరిగింది.అనంతరం అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. డా సురేష్ మాట్లాడుతూ...! దగ్గు ఎక్కువ రోజులు ఉన్నట్లయితే వెంబడే ప్రభుత్వ దావకానకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అలా చేయడం వలన టీవీని తొందరగా గుర్తించి ఆరోగ్యమును కాపాడుకోగలం అలాగే టిబి నీ కూడా నివారించబడుతాం అని చూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశం

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి జూన్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం మాచారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించ నున్నందున కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్చార్జ్ స్వామినాథన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తోపాటు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇలియాస్ పాల్గొంటారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలపై కార్యకర్తల సాధక బాధకాలను పంచుకునే వేదికగా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నందున, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు.

## అభయ గ్రామ సంఘం సమావేశం



**రాజంపేట జోన్ 25 (ప్రజా జ్యోతి)** అభయ గ్రామ సంఘం సమావేశం కుమ్మరి లలిత అధ్యక్షతన గ్రామంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో బ్యాంకు లింకేజ్, శ్రీనిధి ఎంటర్ప్రైజెస్‌ల ప్రాధాన్యతపై చర్చించడమేగాక, గ్రామ సంఘం ఆర్థిక లావాదేవీలపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం ప్రస్తుతం రూ.1,92,118 లాభంలో కొనసాగుతున్నట్లు ప్రకటించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని గ్రామ సంఘం పదాధికారులను సభలో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన గ్రామ సంఘం పదవులకు ఎన్నికలు నిర్వహించగా, కాట్రాల సిద్ధవ అధ్యక్షురాలిగా, ఎర్ర రజిత కార్యదర్శిగా, మంగలి నర్సవ కోశాధికారిగా ఎన్నికయ్యారు. పదవుల్లోకి ఎన్నికైన నూతన పదాధికారులు మంచిగా పని చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి సాయిలు, వీఓఏ ఇందిరా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

– ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ గాఎస్ కె ఖాసీం ఖాద్రి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25.** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీగా బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంకు చెంది ఎస్ కె ఖాసీం ఖాద్రి ఉమ్మడి జిల్లా బాధ్యతలు నియామక పత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడైన డాక్టర్ చంటి ముదిరాజ్ ఎస్ కె ఖాసీం ఖాద్రి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కె ఖాసీం ఖాద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఆర్టీఐ బాధ్యతలు అప్పగించినందుకు చంటి ముదిరాజ్ కి కృతజ్ఞతలు తెలిపారు.


## బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు



**నాగిరెడ్డిపేట్,జూన్25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఏల్లారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా లింగంపల్లి గ్రామా బూత్ అధ్యక్షుడు అంజయ్య తల్లి ఇటీవలే మరణించడంతో ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం నింపారు.అనంతరం మండల కేంద్రంలోని ఓవెంకటేశ్వరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చినూర్ గ్రామ మాజీ ఎంపిటిసి బోయిని బాలయ్య పరామర్శించి తన ఆరోగ్యము పరిస్థితిపై ఆరా తీశారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,మండల అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, రాజు, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు దేవి సింగ్, కృష్ణ, సంతోష్ గౌడ్, విష్ణు, గణేష్, సిద్ది రాములు,రాజు, లింగం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన పై సబ్ కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరణ





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై సబ్ కలెక్టర్, అధికారులు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో పాటు ప్రధాన రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పని చెయ్యాలని చెప్పారు.మాదక ద్రవ్యాల పై ఎవరైనా సమాచారం ఇస్తే వెంటనే ప్రతి అధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై సబ్ కలెక్టర్, అధికారులు పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులతో పాటు ప్రధాన రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పని చెయ్యాలని చెప్పారు.మాదక ద్రవ్యాల పై ఎవరైనా సమాచారం ఇస్తే వెంటనే ప్రతి అధికారి స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కామారెడ్డి బిజెపి పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25.** కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో పట్టణ బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటుచేసి పట్టణ బిజెపి కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు మోటూరు శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ ఉపాధ్యక్షులుగా చిన్నోళ్ల రజిని కాంత్, చిన్నోజి శ్రీనివాస్, గుణేందర్, గంగాధర్, ప్రవీణ్, విజయ్ పాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లుగా రఘు, రాజ గోపాల్, కార్యదర్శులుగా భుమెష్ యాదవ్, ముల్కా శ్రీనివాస్, రంజిత్, గురుమూర్తి, రాజు, గోవర్ధన్, కోశాధికారిగా మల్లేష్, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా ఉప్పు లక్ష్మీపతి, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు గా రాజేందర్, గిరిజన మోర్చ అధ్యక్షుడు గా వినోద్, బీజేవైఎం అధ్యక్షులుగా బాలే భరత్, మహిళా మోర్చా అధ్యక్షులుగా బాలమని, కిషన్ మోర్చా అధ్యక్షులుగా రాజు, మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా లతీఫ్ లను నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, పట్టణంలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరం

### – బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్



కొమురవెల్లి, జూన్ 25, (ప్రజాజ్యోతి) ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారు అని తెలిపారు.అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒకవరం

### – కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవ శ్రీనివాస్



కొమురవెల్లి, జూన్ 25,(ప్రజాజ్యోతి) కొమురవెల్లి మండలంలోని తపస్పల్లి మరియు పోసాన్ పల్లి గ్రామాలలో జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. తపస్ పల్లి గ్రామంలో పుట్ట లక్ష్మీ యాదయ్య,ఎల లక్ష్మీ రాములు, పోసాన్ పల్లి గ్రామంలో మహమ్మద్ రుబీనా బేగంకి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల అధ్యక్షులు మల్లం బాలయ్య, వంగలి నర్సింలు, జనగాం శ్రీకాంత్,మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, బూర్గు గణేష్ గౌడ్, కూర చంద్రం, ఎరబోయిన స్వామి, ముక్కు భాస్కర్,దండు నర్సింలు,జ%శీ%గని రవి, బొచ్చు ఎల్లయ్య, సార్ల లింగం,పుట్ట రమేష్,పుట్ట నర్సింలు,రుద్రం సిద్ధులు,ఈగ అమర్, మొలుగు శ్రవణ్ కుమార్, మొలుగు బద్దిరాజు, ఈగ కనకరాజు,మొలుగు హనమయ్య,కంకణాల కిష్టయ్య,రుద్రం సౌదరయ్య, కంకణాల దుర్గయ్య, గుర్రాల నరసింహులు, మహమ్మద్ ఉరుబిన బేగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు





మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 25: దర్శ అమావాస్య ను పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ. శంబిపూర్ రాజు దర్శించుకున్నారు.బుధవారం ఎమ్మెల్సి దర్శనం కోసం రాగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ ఏడుపాయల దేవాలయ మాజీ చైర్మన్ పట్లోల్ల విష్ణువర్ధన్ రెడ్డిలు సాధారంగ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మరియు యువ నాయకులు ఎల్లపూర్ అజయ్ ,అంతోల్ల అభిలాష్ ,కసాపురం కిరణ్ , చేదల అరుణ్ , భువన చంద్ర తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

### – బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజోద్దీన్



మెదక్ (ప్రజాజ్యోతి) బిఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు బేడీలు వేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజోద్దీన్ ఆరోపించారు. బుధవారం నాడు అయన మాట్లాడుతూ రైతుల కోసం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఇప్పటి వరకు రైతుల కోసం 1.04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.ముఖ్యంగా సన్నబియ్యం ధాన్యం కొనుగోలు, వరికి బోనస్ కు 43 వేల కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు, అలాగే ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు, రైతుల పంట రుణమాఫికి 21 వేల కోట్లు రూపాయలు కేటాయించి,25 లక్షల రైతుల కుటుంబాలకు వెన్నుగా నిలిచిందన్నారు, రైతు భరోసాకు 9వేల కోట్లు కేటాయించడంతో పాటు, పంట పండించే ప్రతి ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్ లో వేయడం జరిగిందన్నారు.రైతు బీమాకు 2వేల కోట్లు వెచ్చించారు, అలాగే పంట నష్ట పరిహారానికి 260కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు జూలై 9న సమ్మె

### – సీఐటీయూ ఆధ్వర్యంలో పలు పరిశ్రమల్లో సమ్మె నోటీసుల అందజేత

### – సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్

జహీరాబాద్, జూన్ 25( ప్రజా జ్యోతి న్యూస్ ) కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9న జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ కోరారు. ఈ రోజు జహీరాబాద్ లోని పలు పరిశ్రమల్లో సమ్మె నోటీస్ లను యాజమాన్యాలకు అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్ద ఎత్తున కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చి బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతి రేకంగా నిర్ణయాలు చేయడం సరైన పద్ధతి కాదు అని, కార్మిక చట్టాలు పరిరక్షించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను ఒక్క కలం పోటుతో కేంద్ర ప్రభుత్వం తీసేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం దేశ వ్యాప్తంగా ఐక్యమవుతున్నారని, జహీరాబాద్ ప్రాంతంలో కూడా కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ నాయకులు నారాయణ, విజయ్ పాల్గొన్నారు.



## వర్షాల కోసం గంగా పూజలు

### – మహిళల ప్రత్యేక అర్చన



జహీరాబాద్, జూన్ 25( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ మండల ఝరాసంగం వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ ఝరాసంగం మండలం లోని బర్దీపూర్ గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్, కుప్పానగర్, అల్లిపూర్, మాచ్నూర్ తదితర గ్రామాలకు చెందిన మహిళలు ఈ గంగా పూజలో పాల్గొన్నారు. మహిళలు రాగి కలశాలలో నీటిని నింపి ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపు అనంతరం దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుని, ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్‌తో కలిసి జ్యోతిర్లింగాలకు గంగాజలంతో జలాభిషేకం చేశారు. మహా మంగళహారతి నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి, రేణుక మాత, పంచ వృక్షాలకు తదితర దేవతామూర్తులకు వర్షాల కోసం ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని భగవంతుడిని వేడుకున్నామని మహిళలు తెలిపారు. అంతకు ముందు వరుణదేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి మహిళలు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, నందిని గిరి మాత, శ్రీపాద్ స్వామి, అనిత, సురేఖ, శివాని, అంజమ్మ, జ్యోతి, పార్వతమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వీఆర్ఏ వృత్తి



ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి ఘటన మనోహరబాద్ మండల పరిధిలోనీ దండుపల్లి వద్ద బుధవారం,చోటు చేసుకుంది. ఎస్సై సుభాష్ గౌడ్, తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన కుక్కదువు మల్లేష్,చోలిపేట యాదయ్య ఇద్దరు టీవీఎస్ మోటార్ వాహనంపై పని నిమిత్తం మనోహరబాద్ వెళ్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో మల్లేష్( 56 ) అక్కడిక్కడే మృతి చెందిగా యాదయ్య కు తీవ్ర గాయాలు కాగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి ఎస్సై సుభాష్ గౌడ్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోరాడకుంటే సమస్యలు పరిష్కరించబడవు.. అడగనిదే అమ్మైనా పెట్టదు

- హక్కుల సాధనకై అంబేద్కర్ సూచించిన మార్గం 'పోరాడు సమీకరించు బోధించు'ను అనుసరించడం ద్వారానే సమస్యలను అధిగమించవచ్చు
- విద్య వచ్చినవాడు ప్రపంచాన్ని జయించవచ్చు
- సమాజంలోని అసమానతలను, కుల వ్యవస్థను విద్యతోనే రూపుమాపవచ్చు
- ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
- సమస్యలుంటే అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తాం
- గురుకులాల్లో ఎక్కడ ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచన
- ఉస్మానియా, కాకతీయ, బాసర యూనివర్సిటీలకు దళితులను వీసిగా నియమించడం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రయత్న ఫలితమే
- అందోల్ పర్యటన సందర్భంగా ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య












అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి): పోరాడకుంటే సమస్యలు పరిష్కరించబడవని, అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదని హక్కుల సాధనకై అంబేద్కర్ సూచించిన మార్గం 'పోరాడు సమీకరించు బోధించు' ను అనుసరించడం ద్వారానే సమస్యలను అధిగమించవచ్చు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం ఆందోలులో పర్యటించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముందుగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆందోల్ మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అందోలులోని గురుకుల పాఠశాల సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో కొనసాగుతున్న బోధన, వారికి అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. అనంతరం వంటశాలను సందర్శించి వంటలు వండేందుకు ఉపయోగిస్తున్న వస్తువులు నాణ్యమైనవేనా..? హైజినిక్ గా వండుతున్నారా? అనే విషయాలు పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఇది ఎస్సీ ఎస్టీ కమిషన్ చెట్టు దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అంటూ ఉపాధ్యాయులను ఉద్దేశించి మళ్లీ వచ్చినప్పుడు చెట్టు ఎదుగుదలను పరిశీలిస్తానని చమత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతులలో రూపుదిద్దుకుంటుందని విద్యకు నిలయాలైన గురుకులాలు బాగుండాలని అన్నారు. దేశం అభివృద్ధి కావాలన్నా రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా గ్రామం అభివృద్ధి కావాలన్నా ముందు విద్యావ్యవస్థ గాడిన పడాలని అన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలను తమ ఎస్సీ, ఎస్టీ కమిషన్ విజిట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కి నివేదిక ఇచ్చిన ఫలితంగా విద్యార్థులకు అందించే మెనులో అవసరమైన మార్పులు చేయడం జరిగిందన్నారు. 40శాతం మెస్ చార్జీలు, 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం ద్వారా ముఖ్యమంత్రి దాతృత్వం చూపించారన్నారు. మా ప్రయత్నం ద్వారా గురుకులాలకు అందించే ఛార్జీల పెంపకం ఫలించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పలు యూనివర్సిటీలకు రిజిస్ట్రార్లుగా వీసీలుగా ఎస్సీ ఎస్టీలను నియమించినందుకు సీఎం రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి యూనివర్సిటీలకు వీసీలుగా.. రిజిస్ట్రార్లుగా.. అవకాశం రాలేదని సీఎం దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ సూచనల మేరకు ఉస్మానియా, కాకతీయ, ట్రిబల్ ఐటీ బాసర లకు దళితులను వీసీలుగా నియమించడం జరిగిందన్నారు. 'పోరాడు సమీకరించు బోధించు' అన్న అంబేద్కర్ విధానానికి అనుగుణంగా మనం నడుచుకుంటే సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. అడగనిదే అమ్మైనా భోజనం పెట్టదు అనే విషయాన్ని గుర్తుంచుకొని బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ తో జిల్లా మంత్రితో జిల్లా ఇన్చార్జి మంత్రితో ముఖ్యమంత్రితో ఇలా అవసరమైన చోట సమస్యను ప్రస్తావించి, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. బాసరలోని ట్రిబుల్ ఐటీ హాస్టల్ భోజన విధానంలో తరచూ తలెత్తుతున్న లోపాలను సవరించడానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ రిపోర్టు ప్రకారం పలు మార్పులు చేయడం ద్వారా సమస్యలు పరిష్కరించబడినవని అన్నారు. విద్య వచ్చినవాడు ప్రపంచాన్ని జయించవచ్చు. కుల వ్యవస్థ నిర్మూలన సమాజంలోని అసమానతలను రూపుమాపడం విద్యతోనే సాధ్యం అని, విధ్యకు దూరంగా ఉండకూడదని ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలలో బాగా చదివి, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని రాష్ట్రస్థాయిలో చదువుల్లో, క్రీడల్లో అందోల్ విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలుంటే అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందిస్తామని, అందోలు గురుకుల విద్యార్థుల అరికాలుకు ముల్లు అంటితే పంటితో తీసివేస్తాం అన్నారు. ఎస్సీ ఎస్టీల సమస్యలపై, బడుగు బలహీన వర్గాల సమస్యలపట్ల అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.

## ఆందోలులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఏర్పాటు చేయండి

### – మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేత





అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి): ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య జోగిపేట వచ్చిన సందర్భంగా ఆందోలులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం జోగిపేటకు చేరుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాల మహానాడు నాయకులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు అందోల్ మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఆందోలులో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను శాలువాతో సత్కరించారు. కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యతో ఫోటోలు దిగడానికి మాల మహానాడు నేతలు పోటీపడ్డారు. అనంతరం మాల మహానాడు నేతలు మాట్లాడుతూ గడిచిన ఎన్నో ఏళ్లుగా తాము జరిపిన ప్రయత్నాలు, అందించిన వినతులు ఫలించలేదని అందుచేత మీరు ప్రత్యేక చొరవ తీసుకొని సంగుపేట శివారుకు అనుకోని ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1141 లో రెండు ఎకరముల భూమి కేటాయించి అందులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ ఏర్పాటు చేయుటకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భక్కి వెంకటయ్య అనుచరులు, మాల మహాను నేతలు పాల్గొన్నారు

# గూడు కోల్పోయి రోడ్డున పడ్డాం ఆదుకోండి

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి గుడిసె వాసుల మొర



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 25 (ప్రజాజ్యోతి) :** గూడు కోల్పోయి రోడ్డున పడ్డామని ఆదుకోవాలంటూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి రేడియో స్టేషన్ ప్రక్కన గుడిసెలు కోల్పోయిన బాధితులు బుధవారం క్యాంపు కార్యాలయంలో కలుసుకొని మొరపెట్టుకున్నారు. విజయవాడ జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా మంగళవారం రోజు రోడ్డు ప్రక్కన వేసుకున్న గుడిసెలను హైడ్రాధికారులు పోలీసుల సహాయంతో తొలగించడం జరిగింది. ఈ క్రమంలో బాధితులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని కలుసుకొని తమకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సుమారు 200 మంది కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ గుడిసెలు వేసుకొని వినాయక విగ్రహాలను తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని,ఈ క్రమంలో మా గుడిసెలు తొలగించడంతో నిలువ నీడ లేకుండా పోయిందన్నారు. తమకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీయొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని బాధితులకు భరోసా కల్పించారు.

# చెందిప్పలోని బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని ప్రత్యేక పూజలు




**శంకర్‌పల్లి జూన్ 25 (ప్రజాజ్యోతి) :** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొనిజేటి సుహాసిని మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి దయతో అందరూ బాగుండాలని ఆమె కోరుకున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు, సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, దర్శన్ గౌడ్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపము జంపన ప్రతాప్



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జూన్ 25 (ప్రజాజ్యోతి) :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నఅని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యాయ్యుడు జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం శ్రేష్ఠ అమావాస్యను పురస్కరించుకుని బోయినపల్లి బాపూజీనగర్, నల్లపోచమ్మ దేవాలయం, కట్టమైసమ్మ ఆలయం, జయనగర్ కాలనీ పోచమ్మ ఆలయాలలో ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున అమావాస్య పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కంటోంమ్నెట్ బోర్డు ముఖ్య అతిధిగా ఫల్గుణి ప్రత్యక పూజలు చేసారు, అనంతరం ఆలయాలలో జరిగిన అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించారు ప్రతి మాస అమావాస్యకు ఈ ఆలయాలలో అన్నదానలు చేయడం శుభపరిణామం అని దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో దుర్గయ్య, రామ రావు, నర్సింహా, అజిత్ కళ్యాణ్, నరేందర్, శ్రీకాంత్, సాయి పంతులు తదితరులు పాల్గున్నారు.

# ప్రజా పాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట

**- శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్**

**- పాలమాకులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్**



**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా బుధవారం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల సహకార సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాల రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా కేవలం 9 రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతు భరోసాలు ప్రజ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, రాంగోపాల్, గుడాల కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, ఆనంద్, గాదె రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ ,సత్యానందం, జురికి రమేష్ , ఉమ్లా నాయక్ ,అశోక్, శ్రీనివాస్ యాదవ్, నీరటి శేఖర్, అశోక్, నజీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో అమానుషం



**- ఆవు మెదడును తరగతి గదిలో ప్రత్యక్షంగా చూపించిన సైన్స్ టీచర్ ఖాసిం బీ**

**- స్కూల్ స్టాఫ్ రూమ్‌లో తోటి ఉపాధ్యాయులు ఇదేమిటని ప్రశ్నించగా ఆవు మెదడు అని చెప్పిన టీచర్**

**- సైన్స్ టీచర్ వ్యవహారంపై మండిపడ్డ హిందువాదులు**

**- సైన్స్ టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయడంతోపాటు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ ముందు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా ఆందోళన..**

**- సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**



**యాలాల్ జూన్ 25 ప్రజాజ్యోతి :** యాలాల మండల కేంద్రములోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆవు మెదడును తీసుకువచ్చి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించిన అవమాన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... యాలల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల దేశాలలో సైన్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఖాసిం బీ మంగళవారం 10వ తరగతి గదిలోకి ఆవు మెదడు తీసుకువెళ్లి ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించింది. దుర్గంతభరితం గా ఉన్న ఆ మెదడు యొక్క వాసనను విద్యార్థులు భరించలేక తీవ్ర అవస్థలు పడ్డారు. పదవ తరగతితో పాటు మరికొన్ని తరగతిలో ఆవు మెదడును చూయించి వివరించింది. మొదటి పాఠం మధ్యలో మానేసి సెప్టెంబర్ లో జరగాల్సిన పాఠంలోని విషయాన్ని ఆధారంగా ఆవు మెదడును చూపించడం పలు విమర్శలకు తావిస్తుంది. త్రీడీ డైమెన్షన్ బోర్డు ఉన్నప్పటికీ ఆవు మెదడు తీసుకురావడం ఏమిటని హిందూ వాదులు ప్రశ్నిస్తున్నారు. బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా పాఠశాలకు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. బుధవారం పెద్ద ఎత్తున వివాదం తెలియజేయడంతో పాటు హిందూ వాదులు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాలలను పైకాట్ చేయడంతో పాటు ర్యాలీగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చేరుకొని బయటాయించి నిరసన వ్యక్తం చేశారు. రూరల్ సీఐ నగేష్, ఎస్సై గిరి, ఎంఈఓ పాఠశాలకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థుల ఉపాధ్యాయుల అభిప్రాయాలు తీసుకుని డీఈవో, కలెక్టర్ కు వివరాలను అందించడం జరుగుతుందని శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని సీఐ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా భాజపా సీనియర్ నాయకులు బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ... హిందూ మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఆవు మెదడును తీసుకువచ్చి విద్యార్థులకు వివరించడం ప్రతి ఒక్క హిందువు ప్రతిఘటించాల్సిన విషయం అన్నారు. ఈ విధంగా విద్యార్థుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా సైన్స్ టీచర్ వ్యవహార శైలి ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విధమైన చర్యకు పాల్పడ్డ సైన్స్ టీచర్ పై పోలీస్ శాఖ విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆవు మెదడు ఎక్కడి నుండి వచ్చిందని, ఒక ఆవును హత్య చేస్తేనే ఆ మెదడు తీసుకురావడానికి ఆస్కారం లభిస్తుందని, గోవును హత్య చేసి, హిందూ మనోభాను దెబ్బతీసే విధంగా ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాదులు డిమాండ్ చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి) :** పేద కుటుంబానికి స్వంత ఇంటి కలను నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీఓ లు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని గ్రౌన్డింగ్ అయినవి, ఎన్ని మార్కవుట్ అయినవి, ఎప్పటివరకు పూర్తి చేస్తారని అన్ని మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి మొదటి విడత, రెండవ విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి మొదటి విడత, రెండవ విడతలో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు 75 శాతము పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిన వాటిని 75 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలనే విషయాన్ని లబ్ధిదారులకు సూచిస్తూ అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ లు అందుబాటులో ఉండాలి. ఏంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన పాఠశాలల్లో మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వనమహోత్సవం కార్యక్రమం లో బాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కు ఉన్న లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగాఎన్ ఆర్ ఇజిఎస్ పనులపై సమీక్షించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఆర్ డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎం అండ్ ఎచ్ ఓ వెంకటరావణ, అన్ని మండలాల ఎంపీ డిఓలు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గంటలు గుండె ఆపి రోబోటిక్ శస్త్రచికిత్స

**- 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు అత్యంత అరుదైన గుండెసమస్య**

**- ఏఎస్‌డీ ఉన్నవారిలో 4-10% మందికే వచ్చే ఎస్‌వీసీ రకం**

**- సాధారణ ప్రజల్లో 0.5% మందికే కనపడే డబుల్ ఎస్‌వీసీ**

**- అత్యంత సంక్లిష్టమైన 5 గంటల శస్త్రచికిత్స చేసిన కొండాపూర్ కిమ్స్ వైద్యులు**



**శేరిలింగంపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** గుండె సమస్యలు పలు రకాలు. వాటికి బయటివైపు నుంచి శస్త్రచికిత్స చేయడం సర్వసాధారణం. కానీ గుండెలోపల శస్త్రచికిత్స చేయాల్సి వస్తే అది చాలా సంక్లిష్టం. అత్యంత అరుదైన గుండె సమస్యతో బాధపడుతున్న 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు సరిగ్గా ఇలాంటి సమస్యే వచ్చింది. అతడికి శస్త్రచికిత్స చేసిన చీఫ్ కన్సల్టెంట్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలిపారు. పుట్టుకతోనే కొంతమందికి గుండెలో లోపాలు వస్తాయి. అయితే, కొన్ని సందర్భాల్లో అవి బయటపడవు. ఈ యువకుడికి కూడా అలాగే అయ్యింది. ఇప్పటివరకు పెద్దగా సమస్యలేమీ లేని అతడు.. బ్యాడ్మింటన్ ఆడేవాడు. కొంత కాలంగా ఇంతకుముందు ఆడినంతసేపు బ్యాడ్మింటన్ ఆడలేకపోవడం, విపరీతంగా నీరసం రావడంతో వైద్యుల వద్దకు వెళ్లాడు. పెద్ద పెద్ద ఆస్పత్రులకు వెళ్లినా, అతడి సమస్య బాగా సంక్లిష్టమైనది కావడంతో ఎక్కడా శస్త్రచికిత్సకు ముందుకు రాలేదు. అతడికి సుపీరియర్ వెనా కావా రకం ఏఎస్‌డీ (యాట్రియల్ సెప్టల్ డిఫెక్ట్) అనే గుండె రంధ్రం ఉంది. ఈ ఎస్‌వీసీ రకం అనేది ఏఎస్‌డీ ఉన్నవారిలో కేవలం 4-10% మందికే ఉంటుంది. కానీ, ఇతడికి డబుల్ ఎస్‌వీసీ ఉంది. తల, మెడ నుంచి చెడురక్తాన్ని గుండెకు తీసుకెళ్లే ప్రధాన రక్తనాళంలో కూడా సమస్య ఉంది. ఇలాంటిది సాధారణ ప్రజల్లో కేవలం 0.5% మందికే వస్తుంది. దీనికితోడు గుండె పైభాగంలోని రెండు గదుల మధ్య రంధ్రం ఉంది. దీంతో అతడికి శస్త్రచికిత్స చేయడం చాలా సంక్లిష్టంగా మారింది.చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవికుమార్ ఆలూరి నేతృత్వంలో అతడి సమస్య ఏంటన్నది పూర్తి స్థాయిలో పరీక్షలు చేశారు. ట్రాన్స్‌యూసోఫేగియల్ ఈసీజీ, రైట్ హార్ట్ కాథెటరైజేషన్ లాంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించారు. ఇలాంటి అరుదైన, సంక్లిష్టమైన గుండె సమస్యలను చిన్నవయసులో గుర్తించడం చాలా ముఖ్యం. పిల్లలు ఆడుకునేటప్పుడు ఆయాసపడినా, నీరసం అనిపిస్తున్నా వెంటనే వైద్యులకు చూపించాలి. దీర్ఘకాలం పాటు వైద్యులకు చూపించకుండా వదిలేస్తే, గుండెకు శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉంటుంది. రంధ్రం వల్ల ప్రస్తుతం మంచిరక్తం వెళ్లి చెడురక్తంలో కలుస్తోంది కాబట్టి రంధ్రాన్ని మూసేసినా ఎలాంటి ఇబ్బంది కలగలేదు.అదే రెండువైపులా ప్రవాహం మొదలైతే (బై డైరెక్షనల్ ఫ్లో) చెడు రక్తం వచ్చి మంచి రక్తంలో కలుస్తుంది. అలాంటప్పుడు ఇక శస్త్రచికిత్స కూడా చేయలేం. ఈ కేసులో సరైన సమయానికి రోగి రావడంతో శస్త్రచికిత్స చేశాం. ఇక అతడు సాధారణ జీవితం గడపొచ్చు. రోబోటిక్ శస్త్రచికిత్సలు గుండె రోగులు కోలుకునే తీరును గణనీయంగా మెరుగుపరిచాయి. శస్త్రచికిత్స చేసిన బృందంలో చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ, కార్డియాక్ సర్జన్ డాక్టర్ వినీత్, కార్డియాక్ ఎనస్థీషియాలజిస్టులు డాక్టర్ దివ్య, డాక్టర్ గోరింత, సీనియర్ సర్జికల్ అసిస్టెంట్ మనో, సీనియర్ క్లినికల్ పెర్ఫ్యూజినిస్టులు దయాకర్ స్వామి, జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా

**- మదనపల్లి కొత్త తండాలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన రెవెన్యూ అధికారులు**

**- ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు - శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**





**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ తాండలో లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 50లో అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని ఫిర్యాదు రావడంతో బుధవారం తహసిల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ జెసిబిల సాయంతో అక్రమ నిర్మాణాలను చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమ కట్టడాలు కట్టిన కఠిన చర్యలు తప్పవన్నారు. మదనపల్లి కొత్త తండాలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 50 లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు రావడం వెంటనే ఆర్ఐ పంపించి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ భూములు ఎవరు అక్రమ కట్టడాలు కట్టిన ఆక్రమించిన నేరుగా తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్**

**అరుణోదయ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ అరుణోదయ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇంకా కాలనీలో మిగిలిన పనులను అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

# న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు క్యాంపస్ ప్రారంభం

**- ఏఐ, రోబోటిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం**

**శేరిలింగంపల్లి,జూన్ 25 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93% మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. రేజర్‌పే, సర్వం ఏఐ, జూమ్‌కార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు, డీఆర్‌డీఓ లాంటి గౌరవనీయ పరిశోధనా సంస్థల్లో వీరు ఇంటర్న్‌షిప్‌లు సాధించారు.భారతదేశ ప్రముఖ టెక్, స్టార్టప్ కేంద్రమైన ఎలక్ట్రానిక్ సిటీలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సరికొత్త క్యాంపస్‌ను నిర్మించింది. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఈ కొత్త క్యాంపస్‌లో 2,500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పించారు.అలాగే, 1,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారు.తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి,విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు.న్యూటన్ స్కూల్‌లో, మేము టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తున్నాం. దీంతో విద్యార్థుల అభ్యాసం మరింత ఆచరణాత్మకంగా, ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా, ఇంకా ప్రభావవంతంగా మారుతుంది అని న్యూటన్ స్కూల్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు. ఈ కొత్త క్యాంపస్‌ను విద్యార్థులందరూ కలిసి పనిచేసే వాతావరణంగా రూపొందించాం.ఇక్కడ విద్యార్థులు కేవలం సిద్ధాంతాలు నేర్చుకోవడమే కాదు, నిజమైన సమస్యలను పరిష్కరించే ఉత్పత్తులను తయారు చేస్తారు. కొత్త ఆలోచనలు,ఆవిష్కరణలు చేపడతారు. ఉద్యోగాలకు సిద్ధంగా ఉండే గ్రాడ్యుయేట్లను తయారు చేయడమే కాకుండా,భవిష్యత్ టెక్ నాయకులను,పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే మా లక్ష్యం.వీరు రేపటి డిజిటల్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తారు అని సిద్ధార్థ్ వివరించారు.

## పట్టణంలోని పలు వార్డులలో పందుల స్వైర విహారం

### పట్టించుకోని అధికారులు.

జగిత్యాల్ టౌన్,జూన్ 25, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణం లోని పలు వార్డుల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందుల పెంపకంపై నిబంధనలు విధించినా పెంపకందారులు వాటిని వీధుల్లో వదిలేయడంతో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.మున్సిపాలిటీ సిబ్బంది చెత్తను పూర్తిస్థాయిలో తరలించకపోవడంతో పందులు చెల్లా చెదురు చేయడంతో అపారిశుధ్యం నెలకొంటుంది. వార్డులలో ఉన్న చెత్తను తీసుకపోవడానికి



పట్టించుకోరు కానీ స్వీట్ హౌస్ షాపులలో, హెూటళ్ల లో చెత్తా చెదారాన్ని ప్రత్యేకంగా వారి కొరకు మున్సిపాలిటీ బండిని ఉదయం వేళలలో పెట్టి తరలిస్తున్నారు కానీ వార్డులలో ఉన్న చెత్తను అలాగే వదిలేసి వెళుతున్నారు.చెత్త సేకరణకు ట్రాక్టర్లు, రిక్షాలు, సిబ్బంది ఉన్నా ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోతుంది. చెత్త సేకరణ చేసే సిబ్బంది సూపర్వైజర్ల ఆదేశాల మేరకు పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు వీధుల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తే సిబ్బంది పనితీరు తెలుస్తుందంటున్నారు.పందులు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో వ్యాధులు ప్రబలుతాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని ప్రజల ఇక్కట్లు తీర్చాలని వార్డు లోని ప్రజలు కోరుకుంటున్నారు.

## పదవ తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల్ టౌన్,జూన్ 25, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా మండల స్థాయిలో 10 వ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానములలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాద్యంలో విద్య అందిస్తుంది అని గతంలో ఎన్నడు లేని విదంగా మంచి విద్యను అందించాలని శ్రీకారం చుట్టింది మీరు ఇలా బాగా చదివి ప్రభుత్వ పాఠశాలలకు పేరు తీసుకు రావాలని ప్రభుత్వ పాఠశాలల పేరు నిలపాలి మీలాంటి వారిని చూసి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపాలని ఆశిస్తున్నాను ప్రస్తుతం ప్రభుత్వ



పాఠశాలలో సీట్ కోసం చాలా మంది నా దగ్గరకు వస్తున్నారు.రాబోయే రోజులలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రాఫిట్ షూ కంపెని యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించిన తాటిపర్తి జీవన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ఎంపీడీవో పాఠశాలల ఉపాద్యాయులు మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య గాజుల రాజేందర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాజీ యువజన నాయకులు గుండ మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

### పాము కాటు వేసే దాకా పుట్ట తొలగించరా..!

### ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్

కొడిమ్యాల,జూన్ 25,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను బుధవారం జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.మోడల్ స్కూల్ పరిసరాలను,భోజన గదులను పరిశీలించి స్కూల్ ఆవరణలో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం,పాము పుట్ట ఉండడంతో.. పాము కాటు వేసేదాక పుట్టను తొలగించరా అని ఆగ్రహం




వ్యక్తంచేశారు.పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు వెంటనే తొలిగించాలని అధికారులను ఆదేశించారు.మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు.ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని విద్యార్థులతో కూర్చొని పరిశీలించారు.తదనంతరం ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించి జరుగుతున్న పనుల వివరాలను లబ్ధిదారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,డిఈఓ రామ్,ఇంచార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్,ఎంపీడీఓ స్వరూప,ఆర్ఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో పూర్తయిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

### రాష్ట్ర స్థాయిలో జూలై1నుండి 5వరకు ఎంపిక

### జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్

జమ్మికుంట, జూలై25( ప్రజాజ్యోతి ):
తెలంగాణలోని స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం బుధవారం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించామని జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించమని తెలిపారు. . జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో జూలై 1 నుంచి 5 వరకు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 60 మంది బాలికలకు 60 మంది బాలురులకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రమేష్,శంకరయ్య, నర్సయ్య,బన్సీలాల్, రమ, శ్రీనివాస్, కృష్ణ,దాతత్రి, శ్రీనివాస్,లక్ష్మణ్,సమ్మయ్య, ప్రతిమా, సత్యనారాయణ, శ్రీలత, శ్రీనివాస్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# జీవన్ రెడ్డి కృషితో దశాబ్దాల కల సాకారం

### జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి రూ.17.50 కోట్లు మంజూరు.

### సంప్రదాయ ఆదివాసీ డప్పు చప్పుళ్ళతో జీవన్ రెడ్డికి జగన్నాథపూర్ ప్రజల కృతజ్ఞత.

జగిత్యాల టౌన్,జూన్ 25, (ప్రజాజ్యోతి)
రాయికల్ మండలం జగన్నాథ పూర్ బోర్నపల్లి గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి రూ.17.50 కోట్లు మంజూరు చేయించడం పై జగన్నాథపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.గిరిజనులు కృతజ్ఞత తెలిపేందుకు.జగిత్యాల తరలివచ్చారు. సంప్రదాయ డోలు చప్పుళ్ళతో జగిత్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో జీవన్ రెడ్డి కి పుష్పగుచ్చాలు అందించి.శాలువాలతో సన్మానించారు.జగన్నాథపూర్ ప్రజల దశాబ్దాల కల వంతెన నిర్మాణం సాకారం చేసినందుకు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గిరిజనులు మాట్లాడుతూ.గతంలో ఎంతమందికి మొర పెట్టుకున్న మా మొర ఆలకించలేదు.జీవన్ రెడ్డి మా కోసం నిరంతరం మా వెంటే ఉంటూ అభివృద్ధికి కృషి చేశారు.మాకు భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే.గతంలో బోర్నపల్లి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, నిర్మాణం పూర్తి చేయించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చిన ఇళ్లు మాత్రమే ఉన్నాయని, ఏ ప్రభుత్వం కూడా ఇల్లు మంజూరు చేయలేదు.ఎన్నో ఏళ్లుగా మీ వెంటే ఉ



న్నాం.భవిష్యత లో సైతం జీవన్ రెడ్డి వెంటే ఉంటాం అని నినదించారు.దశాబ్దాల మా కల జీవన్ రెడ్డి తోనే సాధ్యమైంది అన్నారు.జీవన్ రెడ్డి కి రుణ పడి ఉంటాం అని గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.నిరుపేద వర్గాలైన ఆదివాసీ లతో ఇరవై ఏళ్లుగా అనుబంధం ఉంది.తాగు నీటి సమస్య ఉందని నా దృష్టికి తీసుకు వస్తె పైపులు వేసి, సమస్య పరిష్కరించిన.ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకు వస్తె స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన.2014 లో రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ బోర్నపల్లి వంతెన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయాలని కేసీఆర్ కు విన్నవించి 70 కోట్లు మంజూరి చేయించిన.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్నాథపూర్ బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ప్రజల స్థితిగతుల పై పూర్తి అవగాహనతో అప్పటికప్పుడు నిధులు మంజూరు చేశారు.వంతెన నిర్మాణంతోపాటు బీ టి రోడ్డు వేసేందుకు మొత్తం 17.50 కోట్లు మంజూరు చేశారు.వచ్చే ఏడాది వరకు వంతెన నిర్మాణం పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.మీ బిడ్డగా భావించి, ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.దశాబ్దాల కల సాకారం పై హర్షం వ్యక్తం చేస్తున్నాను.భవిషత్ లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు తో పాటు, మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.రేవంత్ రెడ్డి పాలనలో ఏక కాలంలో పంట సాగు సమయంలో రైతు భరోసా అందించి, చరిత్ర సృష్టించారు.ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను.గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## జేష్ఠ అమావాస్య సందర్భంగా కోసనపల్లి కాలబైరవ స్వామి దేవాలయములో ఘనంగా పూజలు

జగిత్యాల రూరల్,జూన్ 25, (ప్రజాజ్యోతి)
మనిషిలోని " నేను " అనే అహంకారానికి బ్రహ్మ అని పేరు. కాలభైరవత్వం ఈ అహంకారాన్ని పోగొడుతుంది .
అలా బ్రహ్మ దేవుడి అహంకారాన్ని బంగం చేసిన వాడు కాలబైరవుడు.కాల భైరవుడు శివుడి నుంచి ఉద్భవిన్చినావాడు. నా అంతా వాడు లేదు అని విర్రవిగాకుడదని కాలభైరవ కథ చెబుతుంది.అమావాస్య చాలా శ్రేష్టమైన రోజు అమావాస్య రోజు చేసి ఏ కార్యమైనా చాలా గొప్ప ఫలితాన్ని ఇస్తుంది.ముఖ్యంగా పితృదేవతలకు సమర్పించి దానాలు వంటి వాటి వలన ఎంతో పుణ్యఫలం లభిస్తుంది అని ప్రజల విశ్వాసం అమావాస్య రోజు ముఖ్యంగా కాల భైరవుడిని, కాళిక మాతను, దుర్గా దేవిని, విశేషంగా పూజించే రోజు అలాగే పరిహార మంత్రాలు జపం చేస్తున్న వాళ్ళు ఉద్ది గారెలు బెల్లం పానకం నైవేద్యం పెట్టి అధికంగా అమావాస్య రోజు జపము చేసి విశేషంగా జపం చేస్తున్న దేవతను పూజించాలి.అది ఏ ఉపాసనా దేవత అయినా అవే నైవేద్యంగా పెట్టి ఆ ప్రసాదాన్ని ఒక రెండు వడలు అయినా కుక్కకు పెట్టాలి.అమావాస్య రోజున పూజించాలి అనుకునే వారు.
అమావాస్య రోజు భైరవబిఉపాసన చాలా విశేషం కుటుంబ కలహాలు, ఆస్తి గొడవలు, శత్రు బాధలు, అనుమానాలు, ఇంటి మీకు వృత్తి వ్యాపారాలకు ఉన్న నరధిష్టి మొత్తం అమావాస్య రోజు చేసే భైరవుడు ఆరాధన



ద్వారా తొలగి పోతుంది. ముఖ్యంగా సాయంత్రం చేయాలి సాంబ్రాణి పైన తెల్ల ఆవాలు వేసి బైరావుడిని స్మరిస్తూ ఇల్లంతా ధూపం వేయాలి,తర్వాత సాంబ్రాణి పైన బిర్యానీ ఆకులు వేసి మీ భర్త పిల్లలకు ఆ సాంబ్రాణి వేయాలి తరచుగా కిందపడటం దెబ్బలు దిష్టి దోషాలు పోతుంది. బైరావుడిని తీపి పదార్థంలో లడ్డు అంటే ఇష్టం అది పెట్టగలిగితే ఆ రోజు నైవేద్యంగా పెట్టి కుక్కకు ఆహారంగా వేయండి శత్రు బాధలు మిమల్ని భయపెడుతున్న బాధలు తొలగిపోతుంది అని పండితులు వివరించారు. ఈ కాలభైరవ ఆలయము జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి సమీపంలో (5కి మీ దూరంలో)
వెలసిన ఈ క్షేత్రం కోసనపెల్లి గ్రామం అతి పురాతనమైనది అని చెబుతారు అనారోగ్యం తో బాధపడే వారు ఇక్కడకి వచ్చి స్వామి వారి ఆశీస్సులతో ఆరోగ్యవంతులు అవుతారని ప్రజల విశ్వాసం ఈ ఆలయంలో ముఖ్యంగా కూష్మాండ(గుమ్మడికాయ)దీపం తో పూజలు చేస్తుంటారు.ఈ విశిష్టతను పండితులు వివరిస్తూ గుమ్మడి కాయతో ఎన్నో పరిహారాలు సూచించింది శాస్త్రం.
అందులో కూష్మాండ దీపం అని వివరించారు.నరదృష్టి , నర ఘోష , ఆర్థిక సమస్యలు,అప్పుల బాధలు, ఇంట్లో నెగిటివ్ ఎనర్జీ ఎక్కువ అవ్వడం , కుటుంబ కలహాలు, భూతపిశాచ బాధలు
మొదలైన సమస్యలు ఉన్న వారికి కాల భైరవ తత్వం ప్రకారం మంచి పరిహారం ఈ కూష్మాండ దీపం అని వివరించారు. ఈ కూష్మాండ దీపారాధన-విదానము వివరిస్తూ ఈ దీపారాధన బహుళ అష్టమి రోజున కానీ అమావాస్య రోజున కానీ చెయ్యాలి.ధన యోగం కోసం అష్టమి రోజు చెయ్యాలి.జన ఆకర్షణ కోసం అమావాస్య రోజు చెయ్యాలి.ఇలా 19 అమావాస్యలు లేక 19 అష్టములు చేయాలి.ఇది కేవలం ఇంట్లో చేసుకునే దీపారాధన మాత్రమే గుడిలో చేసే విధానం వేరుగా ఉంటుంది.ఒక చిన్న బూడిద గుమ్మడికాయ తీసుకుని దాన్ని అడ్డగ కోసి గింజలు పిక్కలు తీసి దొల్లగ చేసి దానిలో పసుపు రాసి కుంకుమ బొట్టు పెట్టి అందులో నల్ల నువ్వుల నూనె పోసి పెద్ద వత్తులు రెండు వేసి దీపం వెలిగించాలి.ఆ దీపానికి పూజ చేసి దీపం దగ్గర కాల భైరవ అష్టకం 2 సార్లు చదవాలి.ప్రసాదంగా ఖర్జూరం పెట్టండి.ఉదయం బ్రాహ్మి ముహూర్తంలో చేస్తే అద్భుతమైన ఫలితం ఉంటుంది అని పండితులు వివరిస్తున్నారు.ఈ అమావాస్య రోజున ఉపవాసము ఉండాలి ఘన పదార్థం తినకుండా ద్రవ పదార్థం మాత్రమే తీసుకోవాలి అని పండితులు తెలుపుతున్నారు.

## పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

### ప్రాథమిక పాఠశాల పేయింటింగ్, డ్యూల్ డెస్క్ ఏర్పాటు ప్రతిపాదనలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ జూన్ 25 (ప్రజా జ్యోతి) పాఠశాల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 27 లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 తరగతి గదుల మరమ్మత్తు, రిన్నోవేషన్ పనులు పూర్తి చేశామని అన్నారు. జడ్పి పాఠశాలలో ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న ఒక తరగతి గది, ప్రాథమిక పాఠశాల వద్ద తాత్కాలిక స్ట్రక్చర్ తొలగించి గ్రౌండ్ విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు.
గ్రౌండ్ నుంచి జెడ్పీ పాఠశాలకు ఇంటర్ లాకింగ్ టైల్స్ తో పాత్ వే తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పాఠశాలకు



అవసరమైన పెయింటింగ్, విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, మండల విద్యాశాఖ అధికారి ఆరేపెల్లి రాజయ్య, డిప్యూటీ ఈఈ పంచాయతీరాజ్ దేవేందర్, ఏఈ సచిన్, హెడ్ మాస్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై పెయింటింగ్ పోటీలు

చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా పోలీసుల ఆద్వర్యంలో మాదకద్రవ్యాల అవగాహనపై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ పోటిలో



పాల్గోని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేసారు. మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాంబరాజు, ఇంచార్జ్ మేడి శంబయ్య,కానిస్టేబుళ్లసృజన్‌కుమార్,అనిల్,ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎన్నికల కోలాహలం

కరీంనగర్ బ్యూరో, జూన్ 25, (ప్రజాజ్యోతి)
ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమే కాకుండా ప్రజా సంక్షేమంలో ప్రధాన భూమిక పాత్రపోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా|| వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికల నిర్వహణ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఎన్నికలకు సంబందించి దిశానిర్దేశం చేశారు.అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల నిర్వాహణ ఒక గొప్ప అధ్యాయమని, ఎన్నికలను సజావుగా నిర్వహించడానికై ఒక ప్రత్యేక కమీషనను ఏర్పాటు చేయడం జరిగినదని ఆ కమీషన్ ద్వారానే వివిధ ప్రాంతాలలో ఎన్నికల నియమావలిని రూపొందించి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన వసతులను నచ్చిన నాయకుని ఎన్నుకొని సమకూర్చుకుంటారని మరియు అమూల్యమైన ఓటును వేస్తారని గుర్తు చేశారు.ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలోని విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి ఎన్నికలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులను లక్ష్య, తేజస్, ధృవ,సరన్ విభాగాలుగా చేయడం జరిగినదని మరియు ప్రతీ హౌజ్కు బాలికలకు, బాలురకు క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ ఎన్నికలను వేరువేరుగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థుల్లో ఎన్నికలకు సంబందిచిన విషయాలను తెలియపర్చడానికై,వసృత్తంగా అవగాహన కల్పించడానికై ఎన్నికల వాతావర్ణం తలపించే విధంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.
పోలింగ్ ప్రారంభానికి ముందు ఔత్సాహికులు



వారి గుర్తులతో వివిధ తరగతి గదులను సందర్శించి తమ గుర్తులతో ప్రచారం చేసి తమకే ఓటు వేసి గెలిపించాలని తోటి స్నేహితులను అభ్యర్థించారు. ఈ ఫలితాలను త్వరలో ప్రకటించి గెలుపొందిన విద్యార్థులకు వేడుకగా ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెూరా హెూరిగా ఎన్నికల వాతావర్ణం తలపించే విధంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికై రెట్టింపు ఉత్సాహాన్ని ప్రదర్శించారని చెప్పారు. పోటీ దారులందరు. తమ తమ గుర్తులతో వివిధ తరగతి గదులను నమూనా గుర్తులతో సందర్శించి హామిలిచ్చి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
### నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
### సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి
### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్ధతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పొరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్



అగస్త్య మాట్లాడుతూలి 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గతంలో ముంపునకు గురైన ప్రతి హ్యాబిటేషన్ ఇంటిలో ప్రజలను మరోసారి వరదలు వస్తే ఎక్కడికి తరలిస్తామనే మైక్రో లెవల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా సమీపంలో



రిహాబిలిటేషన్ సెంటర్ లను గుర్తించి, అక్కడ అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించాలని, పునరావాస కేంద్రాల సమాచారం ముందుగానే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందించాలని, వరద రాగానే ఆ కేంద్రాలకు వెళ్లేలా ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకొని సత్వరమే పరిష్కరించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వరదల గురించి ముందుగానే మనకు సమాచారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉన్న నీటి వనరులను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో, నీటి వనరులకు సమీప ప్రాంతాల్లో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు అందుబాటులో ఉంచాలని, గజ ఈతగాళ్ళ ను పంపే విధంగా జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. 300 మంది ఆపద మిత్రల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని, విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల నిర్వహణ, అక్కడ ప్రజలకు అవసరమైన ఆహార సరఫరా, మెడికల్ క్యాంపు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు మున్సిపల్, స్థానిక సంస్థల ద్వారా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలో ఉన్న మున్సిపాల్టీలలో వాటర్ లాగింగ్ లేకుండా అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితుల సమాచారం అధికారుల నుంచి వెంటనే తనకు అందాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని అన్నారు. లో తట్టు ప్రాంతాల స్థానిక నాయకులతో సమన్వయంతో ఉండాలని, ప్రజలలో అనవసర ఆందోళన సృష్టించవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లోనీ రోడ్డు గుంతలు పూడ్చివేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో పునరావాస కేంద్రాలలో ప్రజలను తరలించినప్పుడు అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు ముందస్తుగా జిప్ కవర్లు పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో భద్రపర్చుకొనేటట్లు తెలియజేయాలని అన్నారు. ప్రతి మండలంలో గజ ఈతగాళ్ళ జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

- మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి

జిల్లాలో నవంబర్-డిసెంబర్ నెలల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత , కాయల దశలో ఉంటాయని ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై బుధవారం వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించి రైతులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా ముఖ్యంగా నీటి నిల్వ నివారణ వర్షాకాలంలో తోటల్లో నీరు నిలవకుండా చూడాలని , నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోవడం, తెగుళ్లు వ్యాపించడం జరుగుతుంది కాబట్టి నిల్వకుండా చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు, దానికిగాను ఉపాధి హామీ పథకం కింద 12%ఇ%12 మీటర్ల నీటి కుంటలు తవ్వించుకోవాలని, లేకపోతే రైతులు స్వయంగా చిన్న గుంటలు (3%ఇ%3 మీటర్లు) తవ్వి నీరు పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా తేమ నిర్వహణ వర్షాల మధ్య ఎండలు పడటం వల్ల తోటలో తేమ లోపించే అవకాశం ఉందని ,కాయల దశలో తేమను నిలుపుకోవడం అత్యవసరమన్నారు ,తేమ/ నీరు సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఎరువుల వినియోగం:లి పుష్పోత్పత్తి , కాయల అభివృద్ధి దశలో మొక్కలకు పశువుల ఎరువు (5-10 కేజీలు), యూరియా (100 గ్రా), పొటాష్ (50 గ్రా) ఇవ్వాలని, లేదా డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు 19:19:19 లేదా 13:0:45 వారానికి ఒకసారి ఇవ్వాలని సూచించారు. కలుపు నివారణ: పోషకాలు కలుపులకు పోకుండా, ప్రతి వారం తోట పరిశీలించి కలుపును తొలగించాలన్నారు, పురుగు నియంత్రణ: ఆకులను తినే గొంగళి పురుగుల నియంత్రణకు ( 15 రోజులకు ఒకసారి ) వేప కషాయం పిచికారి చేయాలని, అవసరమైతే నిపుణుల సూచనల మేరకు ప్రోక్లైన్ డిలిగేట్



కార్బన్ లాంటివి వినియోగించాలన్నారు, తెగుళ్ల నివారణ: ఆకుమచ్చ తెగుళ్ల నియంత్రణకు వేప నూనె 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని, లేదా కార్బన్ డయా జిమ్ , మాన్కో జబ్ లాంటి మందులు నిపుణుల సలహాతో వాడాలని సూచించారు .రైతులు ఈ సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు. ప్రతి మండల వ్యవసాయ అధికార( ఏవో) విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ) గ్రామస్థాయిలో ఈ సూచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సందేహాల నివృత్తికి అధికారుల అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మాట్లాడుతున్న టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్

### తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ఆధ్వర్యంలో అందుబాటులోకి ప్రత్యేక రైళ్లు
### టూరిజం ఐ ఆర్ సి టి సి జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి
5
తీర్థ యాత్రలకు వెళ్లే

తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ బుధవారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ వివరాలు (ఐదు జ్యోతిర్లింగ యాత్ర లో భాగంగా (ఎస్ సి జెడ్ బి జి 43) ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు అన్నారు, ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుందని దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుందని తెలిపారు, ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్ ,నాందేడ్ ముధ• డ్ , పూర్ణ మీదుగా వెళుందన్నారు, సౌకర్యాలలో భాగంగా రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం ,రాత్రి భోజనం), వాటర్ బాటిల్ , టూర్





ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అదేవిధంగా రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితంగా ఉంటుందన్నారు, ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారని ,ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు ఏర్పాటు చేస్తారని, కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ తో పాటు రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281495843,9281030750,9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %www.irctc tourism.com%బ్సైట్ ని సంప్రధించాలని తెలిపారు.

## అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మైనింగ్ శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాలని, ఎక్కడా కొరత రావడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బుధవారం మైనింగ్, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి, ప్రాధాన్యత కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో ఇసుక కొరతరాకుండా టిజిఎండిసి చూసుకోవాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ఇసుక వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు టి.జి.ఎం.డి.సి. కు అందించాలని, నేరుగా వర్క్ సైట్ వద్ద అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. టి.జి.ఎం.డి.సి. ఖమ్మం క్రొత్త బస్టాండ్ దగ్గర డిగ్రీ కళాశాల ఎదురుగా సాండ్ బజార్ ఏర్పాటు చేసిందని, అదే రీతిలో డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర మార్కెట్ యార్డు, పాలేరు తహసిల్దార్, కూసుమంచి ఎంపిడిఓ కార్యాలయం, సత్తుపల్లి మార్కెట్ యార్డు వద్ద సాండ్ బజార్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాండ్ బజార్ ల నిర్వహణ స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల, నెలలో ఇసుక అమ్మకం ఎంత, నెలకు ఎంత ఆదాయం వారికి సమకూరుతుందో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు నిబంధనల ప్రకారం జీరో పర్మిట్ విధానం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి సాయినాథ్, టిజిఎడిసి పీవో జి. శంకర్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గో దాణా వితరణ కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో జేష్ఠ మాస బహుళ అమావాస్య తిథి సందర్భంగా స్థానిక పెద్దలు, నగర దాల్ మిల్,ఎగుమతి వ్యాపార యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు మరియు సేవా సమితి సభ్యుల దాతృత్వముతో సుమారు రూ.50,000/-ల



విలువ గల గో దాణాను వివిధ గోశాలలకు వితరణ చేయడం జరిగినది. స్థానిక టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాల వారికీ 10 కింటాళ్ళ మినపచున్ని, గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ బెల్లం, తవుడు, పెసర, కంది, బొబ్బర చున్నీ, గోధుమపిండి, కూరగాయలు వగైరలను, కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి గోశాలకు తవుడు బస్తాలను, బెల్లం బాక్సులను దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు వితరణ చేయడమైనది. ఈ సేవా కార్యక్రమం లో సభ్యులు మరియు దాతలు శ్రీ పల్లా లింగయ్య, దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, సుంకర యెల్లారావు, పులిపాటి సంపత్ కుమార్,కందిబండ రమేష్, దేవిశెట్టి బాబు, పెనుగొండ సాయికుమార్, వంగవేటి నవీన్, కటకం భాస్కర్, వంగవీటి శ్రీనివాసరావు, చల్లా రమేష్, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కందిబండ రమేష్, సిరికొండ వెంకటేశ్వర్లు,పెనుగొండ ఉమా శంకర్, జూలకంటి సంతోష్, మైలవరపు భద్రయ్య దంపతులు,ఆర్తి గోవిందరావు, బుర్రి చంద్రయ్య, చీకటిమళ్ల పవన్ లతో పాటు గోశాలల నిర్వాహకులు పై సేవా కార్యక్రమం లలో పాల్గోన్నారు.

## విద్యుత్ షాక్ తో తండ్రి, కొడుకులు మృతి

### -తీవ్ర గాయాలైన తల్లి

ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:

మండలంలోని మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమారుడు మృతి చెందగా తల్లికి తీవ్ర గాయాలు అయ్యాయి. మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామంలో ఎర్రమ్మ తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో బట్టలు వేసుకునే దండం ముట్టుకుంది. కానీ అప్పటికే దానికి దగ్గరలో తెగివున్న విద్యుత్ సర్వీసు వైరు తగిలి విద్యుత్ సరఫరా అవుతుండడంతో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను కాపాడేందుకు భర్త ఏనుగు నరసయ్య (55) పట్టుకోవడంతో అతనికి కూడా విద్యుత్ షాక్ తగలడంతో వీరి కేకలు విన్న చిన్న కుమారుడు ప్రవీణ్ (30) వారిని కాపాడే ప్రయత్నం చేయడంతో తండ్రి, కొడుకులు తీవ్ర విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎర్రమ్మకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా వ్యవసాయమే వీరి కుటుంబానికి జీవనాధారం. ప్రవీణ్ కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న కొమరారం ఎస్సై నాగుల్ మీరా ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దింతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్ల ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న



విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పట్టణాలు, నగరాల్లో పనులు పూర్తి చేయండి: సిఎం

మొదటిపేజీ తరువాయి..

గురించి సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో శానిటేషన్, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థపై శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లపై నీరు నిలిచే చోట ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓఆర్‌ఆర్ వరకు కోర్ అర్బన్ రీజియన్‌లో భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు చేయాలన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లపై పూర్తి ప్రణాళికతో రావాలని చెప్పారు. రాబోయే 25 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు.

## కూతురి చేతిలో హత్యకు గురైన అంజలికి నివాళి

### స్వగ్రామం ఇనుగుర్తిలో అంత్యక్రియలు పూర్తి

మహబూబాబాద్,జూన్ 25(ప్రజాజ్యోతి): కూతురి చేతిలో హత్యకు గురైన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారిణి అంజలి మృతదేహానికి సాంస్కృతిక శాఖ కళాకారులు,డిపీఆర్ఓ రాజేందర్ ప్రసాద్ నివాళ్ళు అర్పించారు. స్వగ్రామం ఇనుగుర్తి గ్రామంలో అంజలి అంతిమయాత్రలో కళాకారులు, జేఏసీ నాయకులు, కుల సంఘాలనాయకులు పాల్గొన్నారు. తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను అంజలి కుటుంబ సభ్యులకు డీపీఆరోఓ రాజేందర్ ప్రసాద్ అందచేశారు .. అంజలి మృతదేహానికి నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్. అంజలి చిన్న కూతురు మనస్విని మాట్లాడుతూ అమ్మను చంపిన ఆ ముగ్గురిని వదలొద్దని ఉరితీయాలని ప్రభుత్వాన్ని కోరింది. అమ్మను చంపిన మా అక్క..శివ, వాళ్ళ తమ్ముడికి ఊరి శిక్షపడాలి.. మాకు న్యాయం చేయాలి.. మా కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి.. సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు సీతక్క, కొండా సురేఖకు దండంపెడుతున్న.. ఆ ముగ్గురిని వదలొద్దని వేడుకుంది. పోలీసులు కస్టడీలో ఉన్న శివను వదిలేయడం వల్లనే శివ బయటకు వచ్చి ఆమ్మను చంపాడని మనస్విని అరోపించింది. సాంస్కృతికశాఖ కళాకారులు గిద్దె రామనర్సయ్య మాట్లాడుతూ.. హత్యకు గురైన అంజలి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి.. అంజలి చిన్న కూతురు మనస్వినిని ప్రభుత్వమే చదివించి..ఇందిరమ్మ ఇళ్లు మంజారు చేయాలి.. అంజలి కుటుంబానికి సాంస్కృతికశాఖ కళాకారుల తరపున తరుపున..5 లక్షల రూపాయల ఇస్తున్నామని తెలిపారు. అంజలిని హత్య చేసిన ముగ్గురిని వదిలి పెట్టవద్దన్నారు. అంజలి కుటుంబాన్ని రేవంత్ సర్కార్ అదుకోవాలని కోరారు.. అంజలి చిన్న కూతురు మనస్వినిని ప్రభుత్వమే చదివించాలని విజ్ఞప్తి చేశారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

మొదటిపేజీ తరువాయి..

చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్ప తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# నేను సైతం..!

- మన్నెంలో 'రాహుల్ రేలా'
- అడవి బిడ్డలకు కొండంత అండ
- గిరిజన ప్రగతికి కీలక అడుగులు
- పదునైన ప్రణాళికలతో ఫలితాలు
- ఏడాది పాలనలోనే యువ ఐఏఎస్ మార్క్
- రాహుల్ రాకతో ఐటీడీఏ అభివృద్ధి ఉరకలు

**ఆరడుగుల బుల్లెట్. అభివృద్ధిలో రాకెట్. అఖిల భారత విజ్ఞాన ఖని. తెలుగు కవి.అడవి బిడ్డలకు అండదండ.మన్యమంతా రేలా జెండా. ఆయనే యువ ఐఏఎస్ ఆఫీసర్ 'గిరిజన బాంధవుడు' బి.రాహుల్.సక్సెస్ కు కేరాఫ్. భద్రాచలం ఐటిడిఎ పిఓగా ఏడాది కాలంలోనే అద్భుతాలు సృష్టించి...మరో 'అల్లూరి'గా గిరిజనులకు అండగా నిలిచారు . భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పిఓ రాహుల్ పాలన పై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం ...**



భద్రాచలం ,జూన్ 25,ప్రజాజ్యోతి : భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ 2024 జూన్ 25న బాధ్యతలు చేపట్టారు. చూడటానికి వయస్సులో చిన్నవాడైన బహు మేధావి. ప్రతీ పని ప్రణాళికలతోనే ముందడుగు వేశారు.తత్ఫలితంగా సత్ఫలితాలు సాధించారు. మన్యానికి రాహుల్ రాక ఏజెన్సీకి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు . గిరిజన ప్రగతి విద్యతోనే సాధ్యమవుతుందని విశ్వసించారు. అందుకే తన ఏడాది పాలనలో విద్య పైన ప్రధాన దృష్టి సాధించారు. విద్యాభివృద్ధికి కంకణ బద్ధులై అనేక విప్లవాత్మక విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలో ఇలా దాదాపు 348 విద్యాసంస్థల్లో చదువుతున్న దాదాపు 30,854 మంది బాలబాలికల విద్యా ప్రగతికి తనదైన శైలిలో పావులు కదిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 32 గిరిజన గురుకుల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న దాదాపు 12,897 మంది విద్యార్థినీ, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశల పాటుపడ్డారు. ప్రాథమిక దశలో సరైన పునాది పడితే అది ప్రగతికి దోహదపడుతుందని విశ్వసించిన పిఓ రాహుల్ ప్రాథమిక పాఠశాల స్థాయి



విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఉద్దీపకం వర్క్ బుక్కులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లలకు కష్టంగా ఉండే గణితము, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో నిష్ణాతుల చేత వర్క్ బుక్కులను తయారు చేపించి గిరి బిడ్డలకు పటిష్టమైన విద్యను అందిస్తున్నారు. పిఓ చర్యలతో నేడు గిరి పిల్లలు వేదిక్ మాథ్స్ మరియు ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో దాదాపు 26 స్కూల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం గమనార్హం. టెన్త్ బాల బాలికలకు స్పెషల్ మెనూ, గ్రాఫ్, మ్యాప్ పాయింటింగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మెటల్ స్కేళ్ళు, ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్ తదితర అత్యవసరాలను అందించి టెన్త్ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించటం జరిగింది. దీంతో సత్ఫలితాలు సాధించటం విశేషం. ఐటీడీఏ స్థాయిలో పదవ తరగతి బాల బాలికలకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 2025 నిర్వహించి ప్రత్యేక ప్రోత్సాహం అందించటం జరిగింది. తరచూ విద్యాసంస్థలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆయా విద్యా సంస్థల నిర్వాహకులను అలర్ట్ చేయడం జరిగింది. పాఠశాలల తనిఖీ సందర్భంలో స్వయంగా పిల్లలకు పాఠాలు బోధించి, తగు మెలకువలు చూపించి వారిని ప్రోత్సహించిన సందర్భాలు కోకొల్లలు. విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మరమ్మత్తుల పనులకు ఒక్కో విద్యాసంస్థకు రూ.40 వేల చొప్పున రూ. 6,22,030 నిధులను వెచ్చించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. గిరిజన పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటల్లో రాణించేలా పిఓ రాహుల్ తనదైన శైలిలో చర్యలు తీసుకున్నారు. విద్యాసంస్థల్లో క్రీడా స్థలాలను గుర్తించి పిల్లలకు క్రీడ తర్ఫీద్ ఇప్పించారు. రూ.25 లక్షలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యాసంస్థల్లో అందుబాటులో ఉంచారు. ఉట్నూర్ నందు 2024-25 సంవత్సరంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో భద్రాచలం ఐటిడిఏ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించటం గమనార్హం.

గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన పెంపొందించేందుకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించి అమలు చేశారు. ఈ ప్రోగ్రాం నచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అన్ని గిరిజన విద్యా సంస్థల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలకు ఉపక్రమించటం పిఓ రాహుల్ సక్సెస్ విద్యాసంస్కరణలకు నిలువుటద్దంగా చెప్పవచ్చు. ఐఐటి, ఎన్ఐటి, ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో సీట్లు సాధించిన గిరిజన పిల్లలకు ఐటీడీఏ తరఫున ఆర్థిక సహకారం, లాప్టాప్ లు అందించి తగు ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. క్రీడల్లో మెరుగైన ప్రతిభ చాటిన వారికి కూడా ఆర్థిక సహకారం చేశారు

### ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కృషి ////

గిరి బిడ్డలకు విద్య అవకాశాలకు పెద్ద పీట వేయటమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పిఓ రాహుల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన యువతకు వివిధ ఉద్యోగ,ఉపాధి కోర్సులలో శిక్షణ అందించి వారికి తోడ్పడుతున్నారు. బి.టి.పి.ఎస్, ఐటిసి, జెన్కో ప్రతినిధులతో మాట్లాడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు.
డీఎస్సీ,నీట్,పోలీస్,ఎస్ఐ వివిధ గ్రూప్ పరీక్షలకలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిష్ణాతులచే కోచింగ్ ఇప్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గ్రంథాలయానికి 25 లక్షల రూపాయల ఖర్చుతో రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతగానో సౌకర్యంగా మారింది. గిరిజన యువత శిక్షణ కేంద్రంలో కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. ఐటీసీ ప్రదం ద్వారా భద్రాచలంలో పిటీషన్ కోర్సులో 87 మందికి, బూర్గంపహాడ్లో అసిస్టెంట్ ఎలక్ట్రీషన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకు నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇప్పించారు.

### గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకై ///

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ వైద్యులు ఎప్పుడు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.మందులు, వ్యాక్సిన్లు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారు. పీహెచ్సీ ఆవరణలో గిరిజనులకు ఇబ్బందులు కలగ కుండా సిసి రోడ్లు, ఎమర్జెన్సీ ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు,కొత్త పీహెచ్సీల నిర్మాణం, సిబ్బందిని సర్దుబాటు చేయడం, మారుమూల ప్రాంత పీహెచ్సీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రమాద బీమా పథకాలు అందించడానికి కృషి చేశారు. తల్లి ఆరోగ్యం పోషకాహార కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసూతి సేవలు, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, ఆలన, ఈ సంజీవని, తెలంగాణ దయాగ్నస్టిక్, జాతీయ క్షయ నివారణ, కుష్టు వ్యాధి నిర్మూలన తదితర ప్రభుత్వ కార్యక్రమాలను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో విజయవంతంగా నిర్వహించడంలో తనవంతు పాత్ర పోషించారు

### గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు అభివృద్ధి పనులు ///

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పిఓ పలు అభివృద్ధి పనులను నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనముల పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 1999 గ్రామపంచాయతీ భవనములు మంజూరు కాగా, రూ. 3980.00 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికే ఇందులో 53 పనులు పూర్తికాగా, మరో 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. మరో 95 పనులు పురోగతిలో ఉన్నవి. గిరిజన భవనముల పథకం కింద 7 గిరిజన భవనములకు రూ. 760.00లక్షలు మంజూరు కాగా వీటిలో ఐదు పనులు పూర్తి కాగా మరో రెండు పనులు పురోగతిలో ఉన్నాయి. గురుకుల పాఠశాల భవనముల పథకముల కింద 12 గురుకుల పాఠశాల భవనములకు రూ. 5520.00 లక్షలు మంజూరైతే ఇందులో ఆరు పనులు పూర్తికాగా మరో ఐదు పనులు పురోగతిలో ఉన్నాయి. మరొకటి ప్రారంభ దశలో ఉంది. ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం కింద 121 బీటీ రోడ్లు మంజూరు కాగా,రూ. 17849.00 లక్షలతో పనులు చేపట్టి 32 పనులు పూర్తి చేశారు. 56 పనులు పురోగతిలో ఉండగా 33 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఏ ఏ పీ సి పథకం కింద 20018 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కోసం రూ. 495.70 లక్షలు మంజూరు గాక పనులు చేపట్టే ప్రారంభించడం జరిగింది. ఇందులో 218 పనులు పూర్తి చేశారు

### గిరిజన మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత ///

ఎం.ఎస్.ఎం.ఈ యూనిట్ మహిళలు వారి యొక్క యూనిట్లు నడిపించుకోవడానికి రూ. 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారు మార్కెటింగ్ సౌకర్యం చేసుకోవడానికి అవకాశాలను కల్పించారు. దేవస్థానం, గిరిజన మ్యూజియం, ఐటిడిఏ కార్యాలయంలో షాపులు ఏర్పాటు చేయించి జీవనోపాధికి చేయూతనిచ్చారు. ఆర్టీపి పథకం కింద నిరుద్యోగ గిరిజన యువకులకు వాహనాలు అందించారు. మహిళలు పురుషులతో ఏమాత్రం తీసుకోకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి అమలు దిశగా ప్రయత్నించారు

### పిసా చట్టం పకడ్బందీగా అమలు చేస్తూ ///

గిరిజన గ్రామాలలో లభిస్తున్న సహజ వనరులు గిరిజనులుకే చెందేలా పిసా చట్టం ద్వారా మత్స్య సొసైటీల ఏర్పాటు, ఇసుక ర్యాంపులు మహిళలు నిర్వహించుకునేలా అవకాశాలు కల్పించి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారు.

### గిరిజన రైతాంగానికి చేదోడు వాదోడుగా ///

గిరిజన రైతాంగానికి పివో రాహుల్ ఎనలేని సేవలందించారు.గిరిజన గ్రామాలలోని రైతులు పోడు భూములలో పంటలు పండించుకునే రైతులకు సేంద్రియ పంటలపై అవగాహన కల్పించి వారికి కరెంటు బోరు, మోటర్లు సబ్సిడీపై అందించడానికి ప్రత్యేక కృషి చేశారు.
గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గిరిజన రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది.
దమ్మపేట మండలంలోని కొండరెడ్ల గిరిజన గ్రామాలలో లెవెన్ కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు పొడిగించుటకు దాదాపు 6 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. గిరిజనుల పోడు భూములలో వంద శాతం సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకు ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం ద్వారా 2 లక్షల 10 వేల గిరిజన రైతులకు, 6 లక్షల ఎకరాలకు రూ.12,600 కోట్లతో బోరు, సోలార్ మోటర్ నియోజకవర్గాల వారీగా అందించడానికి కృషి చేశారు.

### గిరిజన ప్రగతికి అడుగులు ///

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కొండ రెడ్లకు 274, ఇతర తెగల గిరిజనులకు 4,750 ఇండ్ల ప్రతిపాదనలకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించుటకు కృషి చేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక సహాయం అందజేశారు.
ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్రరేఖకు దిగున ఉన్న గిరిజన కుటుంబాలలో 26 మందికి తక్షణ సహాయం కొరకు రూ.6.20 లక్షలు మంజూరుకు కృషి చేశారు.
దమ్మపేట మండలం పూసుకుంట, గోగులపూడి కొండ రెడ్ల గిరిజనులకు 12 బోరు బావులు, 11 కేవీ ట్రాన్స్ఫార్మర్లు, 12 లక్షల 14 వేల రూపాయల వ్యయంతో విద్యుత్ సరఫరాకు, గోగులపూడి గ్రామంలో రూ.49 లక్షలతో కొండ రెడ్ల నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో హస్తకళల శిక్షణ, అగర్బత్తి, సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగల పెంపకం,గుబ్బల మంగమ్మ గుడి దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ కై జనరేటర్ సౌకర్యం,వెదురు వస్త్రాద



తయారీకి ఆధునిక యంత్రాలు అందించి వారి జీవనోపాధికి కృషి చేశారు.

### భళా ట్రైబల్ మ్యూజియం ///

అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో రూ.50 లక్షల రూపాయలతో మ్యూజియం ఆధునీకరణ పనులు చేపట్టి మ్యూజియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంలో సఫలీకృతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించి మ్యూజియం అభివృద్ధికి రూ. 1 కోటి మంజూరుకు కృషి చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట వేసింది. కోయ, నాయకపోడు, లంబాడా, కొండ రెడ్లకు చెందిన గిరిజన సంస్కృతి ఇక్కడ పరిరక్షించబడుతోంది. గిరిజన సాంప్రదాయ వెదురు ఇల్లులు, మట్టి ఇల్లులు, మంచె, సెల్ఫ్ పాయింట్లు, పిల్లల బోటింగ్,,బాక్స్ క్రికెట్, పిల్లల ఆట స్థలం, విలువిద్య,ఇసుక వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్ట్, గిరిజన సంస్కృతి చిత్రాలు ఏర్పాటు చేయడంతో అవి యాత్రికులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా గిరిజన ఆహార వంటకాలను ఇక్కడ అందుబాటులో ఉంచటంతో యాత్రికులు ఆస్వాదిస్తున్నారు. నిత్యం వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ట్రైబల్ మ్యూజియం సందర్శిస్తున్నారు. విహార విజ్ఞాన యాత్ర స్థలంగా ఈ మ్యూజియంభాసిల్లుతోంది.గిరిజనుల కోయ భాష అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి యువకులకు తెలియజేయడానికి ప్రతి ఆహ్వాన పత్రాలు, కోయ భాష తెలుగు లిపితో ముద్రించి వాటి పరిరక్షణకు కృషి చేశారు.భద్రాచలంలో నిర్వహించిన ముక్కోటి, శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి తన వంతు కృషి చేశారు.ప్రతి గిరిజన కుటుంబాలతో ఇంటి సభ్యుడిల వారితో కలిసి మెలిసి గిరిజన జాతరలు,భూమి పండుగలు,ఏరువాక పండుగలో పాల్గొంటూ వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ ఐటీడీఏ పీవో రాహుల్ వారిలో ఉత్సాహాన్నినింపుతున్నారు. మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కాలంలో పెద్దపల్లి ఎంపీ ఎలక్షన్లో బెల్లంపల్లి కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం తరఫున గవర్నర్ చేతులు మీదుగా ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు



మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967